


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం 28, ఫిబ్రవరి 2026


## ప్రజలకు లబ్ధి చేకూరేలా కేంద్ర ప్రాయోజిత పథకాలను పకడ్బందీగా జిల్లాలో అమలు చేయాలి

- పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి
- కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలి
- 10 వేల ఇందిరమ్మ ఇళ్లకు స్లాబింగ్ పూర్తి
- ఖమ్మం జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్షించిన ఎంపి, జిల్లా కలెక్టర్



2 లో..

## జిల్లా క్రీడా రంగా అభివృద్ధిలో
# జితేష్ వి పాటిల్ చెరగని ముద్ర

- కలెక్టర్ ప్రోత్సాహంతో సీఎం కప్ పోటీలో జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభ
- ఇల్లందు మినీ స్టేడియం నిర్మాణానికి రూ 1.50 కోట్లు కేటాయింపు
- డి ఎం ఎఫ్ (టి) రూ 71.00 లక్షలతో క్రీడా సామాగ్రి కొనుగోలు
- రూ 5.00 కోట్లతో డి ఎం ఎఫ్ (టి) నిధులతో అశ్వరావుపేట మినీ స్టేడియం కు కేటాయింప

2 లో..

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** క్రీడాకారులలో క్రీడ స్ఫూర్తిని నింపుతూ... ప్రతి క్రీడా కార్యక్రమానికి వెన్నుదన్నుగా నిలిచిన జిల్లా కలెక్టర్ బదిలీ అవడం పై జిల్లా క్రీడాకారులు, కోచ్ లు, క్రీడా సంఘాలు జీర్ణించుకోలేక భావోద్వేగానికి లోనవుతున్నారు. జిల్లా క్రీడా రంగానికి ఆయన చేసిన విశేష సేవలను స్మరించుకుంటూ... జిల్లా క్రీడలోకం ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.





## 'కొత్తగూడెం - పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్'గా
# నామకరణం చేయాలి

-కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు
-అసెంబ్లీలో తీర్మానం చేసి పేరు మార్చాలని సీఎంకు విన్నపం

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పేరును 'కొత్తగూడెం - పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్'గా మార్చాలని కోరుతూ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఇటీవల కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలతో పాటు సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయతీలను విలీనం చేసి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.



2 లో..

## పోలీసుల ఆధ్వర్యంలో
# ఉచిత కంటి వైద్య శిబిరం



2 లో..

## వైరా పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ చర్చిలో ప్రార్థనలు నిర్వహించిన
### మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళవైస్ చైర్మన్ కట్ట సంతోష్



వైరా ముస్సిపాలిటీ పరిధిలోనిఇందిరమ్మ కాలనీలో చర్చిలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రార్థనలు నిర్వహించారు.

**వైరా సూర్య ఆర్ సి :-**



2 లో..

# జిల్లా క్రీడా రంగా అభివృద్ధిలో జితేష్ వి పాటిల్ చెరగని ముద్ర







ఆయన జిల్లా క్రీడారంగానికి అందించిన సేవలు, జిల్లా క్రీడా సంఘాల, కోచ్ ల, క్రీడా కారుల గుండెల్లో ఎప్పటికీ గుర్తుండిపోతారని... ఇదే స్ఫూర్తితో వారు బదిలీపై వెళ్లే జిల్లాకు కూడా... అయన సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా అయన బాధ్యతలు చేపట్టిన నాటి నుండి జిల్లా క్రీడారంగా అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేసి చెరగని ముద్ర వేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్నో క్రొత్త శిక్షణ జిల్లా క్రీడా శాఖలో ఆయన హయాంలో గణనీయమైన మార్పులు వచ్చాయి. సరిలేరు మీకెవ్వరు అంటూ ఎన్నో కొత్త క్రీడా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడంలో ఆయనకు ఆయనే సాటి.

**–ఆయన కృషి వలన క్రీడాభివృద్ధి పనులు, విజయాలు:** డి ఎం ఎఫ్ (టి) రూ71.00 లక్షల నిధులతో క్రీడ సామాగ్రి కొనుగోలు చేయటం. రూ 1.50 కోట్లతో ఇల్లందు మినీ స్టేడియం ఏర్పాటు చేయటం, రూ 5.00 కోట్లతో డిఎంఎఫ్ (టి) నిధులతో అశ్వారావుపేట మినీ స్టేడియం నిర్మాణం, అదేవిధంగా భద్రాచలం, అశ్వారావుపేట స్టేడియం కొరకు స్థలాల కేటాయింపు, కలెక్టర్



ప్రోత్సాహంతో జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలలో అద్భుత ప్రతిభ కనపరిచి ఒకేసారి 54 పథకాలు సాధించడమే కాకుండా, కలెక్టర్ కృషితో 2024,2026 లో వరుసగా 50 కి పైగా పథకాలు సాధించి రాష్ట్రంలో జిల్లా ఖ్యాతిని నిలబెట్టారు. నిరుపయోగంగా ఉన్న పాల్వంచ మినీ స్టేడియాన్ని వినియోగంలోకి తెచ్చి అక్కడ అత్యధిక క్రీడా సౌకర్యాలను కల్పించారు. ప్రస్తుతం అక్కడ ఆర్చరీ, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, లాంగ్ టెన్నిస్, వంటి క్రీడల్లో విద్యార్థులకు నిరంతరం శిక్షణ అందుతుంది. భద్రాద్రి జిల్లాలో లేనటువంటి అత్యాధునిక రైఫిల్ షూటింగ్ సెంటర్ ను, బాక్సింగ్ రింగ్, మరియు ట్రైక్వాండో మ్యాట్స్ ఏర్పాటు చేశారు. సైక్లింగ్ ప్రోత్సహించేందుకు గిరిజన విద్యార్థులకు స్పోర్ట్స్ సైకిలను పంపిణీ చేశారు.

ప్రభుత్వ పాఠశాలలలో 15 టేబుల్ టెన్నిస్ బోర్డులను, కబడ్డీ క్రీడా కోసం అవసరమైన మ్యాట్స్ ను (3 సెట్లు) ఇతర క్రీడ సామాగ్రిని సమకూర్చారు. ఫుట్ బాల్ క్రీడను ప్రోత్సహించేందుకు క్లబ్బులను ఏర్పాటు చేయటంతో పాటు క్రీడా సామాగ్రిని అందించారు. హెచ్ ఐ ఎఫ్ఐ ఫౌండేషన్ (ఎన్జీవో) సాకారంతో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీ నవభారత్ లో బాస్కెట్ బాల్ ప్రమోట్ చేస్తూ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. హాకీ క్రీడను ప్రోత్సహించేందుకు కొత్తగూడెంలోని శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో ప్రత్యేక గ్రౌండ్ ఏర్పాటు చేశారు. ఆర్చరీ, సైక్లింగ్ మరియు సాఫ్ట్ బాల్ వంటి క్రీడల కోసం అంతర్జాతీయ స్థాయి పరికరాలను తెప్పించి క్రీడాకారులకు అండగా నిలిచారు. బదిలీపై వెలుతున్న అయన కు డి వై ఎస్ఓ పరంధామ రెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ నరేష్, బాస్కెట్ బాల్ కోచ్ జాన్సన్ డేవిడ్, హాకీ సెక్రెటరీ ప్రేమ్ కుమార్, స్టెల్లా, కోచ్ హిమాం, బాక్సింగ్ సెక్రెటరీ ఎం రమేష్, రెస్లింగ్ సెక్రెటరీ ఖాసీం హుస్సేన్, కబడ్డీ సెక్రెటరీ స్వాతి ముత్యం, అథ్లెటిక్ సెక్రెటరీ మహీధర్,కోచ్ మల్లికార్జున్,నాగరాజు, జిల్లా క్రీడాకారులు, కోచ్ లు, క్రీడా సంఘాలకు చెందిన వారు హృదయపూర్వక వీడ్కోలు తెలియజేసారు.

# ప్రజలకు లబ్ది చేకూరేలా కేంద్ర ప్రాయోజిత పథకాలను పకడ్బందీగా జిల్లాలో అమలు చేయాలి

ఖమ్మం, సూర్య బ్యూరో ప్రజలకు లబ్ది చేకూరేలా కేంద్ర ప్రాయోజిత పథకాలను జిల్లాలో పూర్తి స్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలనీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ సభ్యులు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు డాక్టర్ మట్టా రాగమయి, రాందాస్ నాయక్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి పాల్గొన్నారు.

దిశ సమావేశంలో ప్రస్తుతం వారి శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలపై జిల్లా సంక్షేమ అధికారి, జీఎం పరిశ్రమలు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, మున్సిపల్ కమీషనర్ లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, పీ.డి జాతీయ రహదారులు, పి.డి. హౌసింగ్, విద్యుత్ శాఖ, మిషన్ భగీరథ అధికారులు నివేదికలు వివరించారు.

పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం స్థానంలో నూతనంగా వచ్చిన వికసిత్ భారత్ జి రామ్ జి పథకం మార్గదర్శకాలు ప్రతి ప్రజా ప్రతినిధికి అందేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అందించే మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ద్వారా నడిచే వివిధ వైద్య సేవలలో ఉన్న ఖాళీలను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీకి చర్యలు తీసుకోవాలని, ఖమ్మం ఆసుపత్రి మరమ్మత్తు, క్రిటికల్ కేర్ బ్లాక్, ఇతర మౌళిక వసతుల పనుల పురోగతి వివరాలు అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు జిల్లాలోని ఐటిఐ, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థులకు పెద్ద ఎత్తున ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించామని అన్నారు. జిల్లా లో ఉన్న సెంట్రల్ టూల్ డిజైన్ సెంటర్ కు కేంద్రం నుంచి నిధులు సాధించేలా ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రాబోయే రబీ సీజన్ లో ధాన్యం కొనుగోలు రవాణా కోసం వినియోగించే వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాలో 9 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ చేపట్టేందుకు పటిష్ట కార్యాచరణ చేపట్టామని, దీని వల్ల మహిళల్లో సర్వైవల్ క్యాన్సర్ రాకుండా చేయవచ్చని తెలిపారు. ఆర్.ఓ.బీ పనులు, టోల్ టెండరింగ్ పనులు సమాంతరంగా జరగాలని అన్నారు. మార్చి 20 నాటికి జిల్లాలో అత్యధికంగా ప్రమాదాలు జరిగే 30 జంక్షన్ లలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు అవసరమైన చర్యలు పూర్తి చేస్తామని తెలిపారు.

జాతీయ రహదారులకు సంబంధించి భూ సేకరణ చివరి దశకు చేరుకుందని, భూ సేకరణ అంశం కోర్టులో పెండింగ్ ఉన్న వాటిపై రైతులతో చర్చిస్తూ సమస్య పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ దశకు చేరుకున్నాయని, వీటిని 2 నెలల్లో పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేసేలా పనిచేస్తున్నామని అన్నారు. ధంసలాపురం వద్ద అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు కేటాయించి పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేసేలా కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. వైరా పట్టణ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు అనువైన స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

లిఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం స్థానంలో నూతనంగా ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ జి రాంజీ పథకం వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ కూలీలకు పని వేళలు ఏమైనా తగ్గాయా స్టడీ చేసి రిపోర్ట్ అందించాలని కోరారు.

జిల్లాలో మంజూరు అయిన ఉపాధి హామీ పనులు, వాటి పురోగతి మనకు ఇంకా రావాల్సిన పెండింగ్ బకాయిల అంశం ఎప్పటి కప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు. విద్యాశాఖ పరిధిలో అనేమియా బారిన పడే పిల్లలను గుర్తించి అవసరమైన పోషకాహారం అందేలా చూడాలని అన్నారు. ఆసుపత్రులలో సి సెక్షన్ డెలివరీ తక్కువ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖమ్మం దేవరపల్లి ఎన్.హెచ్ ఎప్పటి వరకు ఓపెనింగ్ అవుతుందో చెప్పాలని, ఎన్.హెచ్ ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు పొందిన రైతులు బోర్లు వేసేందుకు, కరెంట్ పెట్టుకునేందుకు ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు కొంత మందికి నిర్మాణం మధ్యలో ఎల్ 1 నుంచి ఎల్ 3 మార్చడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని, మొదటి దశలో మంజూరు చేసిన ఇండ్లు వర్షాకాలం రాకముందే పూర్తయ్యే విధంగా కృషి చేయాలని కోరారు.

లిసత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ సత్తుపల్లి ఆసుపత్రి సెక్యూరిటీ గార్డ్స్ డిప్యూటేషన్ పై మరో చోట పని చేయడం వల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. సత్తుపల్లి ఆసుపత్రికి కేటాయించిన అంబులెన్స్ డ్రైవర్ పోస్ట్ శాంక్షన్ చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ సమస్యల కారణంగా త్రాగునీటి ఇబ్బంది గ్రామాలలో ఉందని, వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, మున్సిపల్ చైర్ పర్సన్లు, సర్పంచులు, జిల్లా అధికారులు, దిశ కమిటీ సభ్యులు, మునిసిపల్ కమీషనర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఎ రైవ్ ఎ లైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక డివిఆర్ ఫంక్షన్ హాలులో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ వి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు నెల చివరి వారంలో ఈ కార్యక్రమాన్ని



నిర్వహిస్తున్నామన్నారు.ప్రమాదాల నివారణపై లారీ,ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. వాహనాలు నడిపేటప్పుడు మన వాహనంతో పాటు ఎదుటి వాహనాలను కూడా జాగ్రత్తగా పరిశీలించాలన్నారు.ఇంటి నుండి బయటకు వెళ్లిన వారు క్షేమంగా ఇంటికి తిరిగి వెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం సి ఐ పాటి నాగబాబు మాట్లాడుతూ..ప్రతీ ఒక్కరూ వాహనాలను నడిపేవారు తమ కంటి చూపును కూడా ఆరు నెలలకు వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన డిఎస్పీ,సి ఐ లు కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరానికి లయన్స్ క్లబ్ తమ వంతు సహకారం అందించారు. కార్యక్రమంలో మణుగూరు, ఏడూళ్ల బయ్యారం ఎస్సైలు నగేష్, సురేష్, ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ సంజీవరావు, లయన్స్ క్లబ్ సభ్యులు కముజు చంద్ర మోహన్, గాజుల రమేష్, డాక్టర్ సమ్మయ్య, ఎం.శ్రీనివాసరావు, మీరా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# 'కొత్తగూడెం - పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్'గా నామకరణం చేయాలి

అయితే, ఈ నూతన కార్పొరేషన్కు కేవలం కొత్తగూడెం పేరు మాత్రమే ఉందని, పాల్వంచ పేరు చేర్చాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారని, వారి మనోభావాలను గౌరవిస్తూ పేరు మార్చాలని ఎమ్మెల్యే కోరారు. పాల్వంచకు ఘనమైన చరిత్ర ఉందని, గతంలో ఇది ఒక సంస్థానంగా, ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గంగా విరాజిల్లిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అటువంటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన పాల్వంచ పేరును కార్పొరేషన్లో చేర్చడం ద్వారా ఆ ప్రాంత గౌరవాన్ని, ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడినట్లవుతుందని కూనంనేని పేర్కొన్నారు. కార్పొరేషన్ పేరు మార్పు విషయంలో పాల్వంచ ప్రజల కోరిక అత్యంత సమంజసమని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. త్వరితగతిన 'కొత్తగూడెం–పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్'గా అధికారిక ప్రకటన వెలువడేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరుతూ పంపిన లేఖలో ఆయన వివరించారు.

# వైరా పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ చర్చిలో ప్రార్థనలు నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళవైస్ చైర్మన్ కట్ట సంతోష్

ఈ సందర్భంగాడాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ మాట్లాడుతూ వైరా పట్టణ అభివృద్ధికి మున్సిపాలిటీ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. సమాజంలో మత సామరస్యాన్ని కాపాడుతూ, అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు.ఆర్థిక సహాయం అందించారు వైస్ చైర్మన్ కట్ల సంతోష్ మాట్లాడుతూ చర్చి ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి మున్సిపల్ పాలకవర్గం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందనిహామీఇచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పోదిల హరినాథ్ ఉండ్రు శ్యామ్ బాబు పళ్లపు కొండలు పుల్లయ్య తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ చర్చి ఫాదర్లు, కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చర్చి నిర్వాహకులు చైర్పర్సన్ మరియు వైస్ చైర్మన్ శాలువాలతో ఘనంగా సన్మానించారు



సూర్య
www.suryaa.com
శనివారం 28, ఫిబ్రవరి 2026

# శ్రీ సీతారామ చంద్ర స్వామి భక్తులకు ఆర్టీసీ సంస్థ శుభవార్త

**ఇంటి వద్దకే భద్రాచలం శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ తలంబ్రాలు**



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరగబోయే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ తలంబ్రాలను భక్తులకు ఇంటి వద్దనే అందజేయాలని ఆర్టీసీ లాజిస్టిక్ విభాగం నిర్ణయించింది. మార్చి 27 న భద్రాచలంలో అత్యంత వైభవంగా జరగబోయే శ్రీరామనవమి వేడుకలను దృష్టిలో ఉంచుకొని వివిధ కారణాల వల్ల భద్రాచలం కు వెళ్లలేని భక్తుల కొరకు దేవదాయ శాఖ సహకారంతో ఇంటి వద్దకు కళ్యాణ తలంబ్రాలను చేరవేయబడునని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఏ. సరిరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో విశిష్టత కలిగిన ఈ తలంబ్రాలు ప్యాకెట్లు పొందాలనుకునే భక్తులు ఆన్లైన్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కార్గో సెంటర్లయందు 151 రూపాయలు చెల్లించి బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ విధంగా బుక్ చేసుకున్న తలంబ్రాలను కళ్యాణోత్సవం అనంతరం భక్తుల ఇంటి వద్దకే చేరవేయబడునని తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ ను ఖమ్మం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిప్యూటీ ఆర్.ఎం. యు. రాజ్యలక్ష్మి, ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్, ఎకౌంట్స్ ఆఫీసర్ జ్యోత్స్న, పర్సనల్ ఆఫీసర్ శ్యామలాదేవి మరియు కార్గో సిబ్బంది పాల్గొన్నారు. బుకింగ్ వివరాలకు ఖమ్మం: 9154298583, మధిర,సత్తుపల్లి 9154298585, కొత్తగూడెం, ఇల్లందు 9154298582, భద్రాచలం, మణుగూరు 9154298586 సంప్రదించాలని తెలిపారు.

## ఐటిడిఏ పిఓ,జిల్లా ఎస్పీ లకు సంతు సేవాలాల్ ముగింపు వేడుకల ఆహ్వానం

**– ఏఎంసీ చైర్మన్ బానోత్ రాంబాబు**



ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు పట్టం లోని జె కే కాలనీ సింగరేణి గ్రౌండ్ లో నేడు నిర్వహించబోయే సద్గురు సంతు సేవాలాల్ మహరాజు జయంతి ముగింపు వేడుకలకు ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య,ఎంపి బలరాం నాయక్ హజరవుతున్నారు. ఈ నేపథ్యంలో అతిధులుగా హజరు కావాలని కోరుతూ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్,జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజు ని వారి కార్యాలయాలలో ఏఎంసీ చైర్మన్ భానోత్ రాంబాబు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వెంట రెపల్లెవాడ సర్పంచ్ బానోత్ శారద,సుదిమళ్ళ మాజీ సర్పంచ్ కల్తీ పద్మ,టౌన్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప,బానోత్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఒకరికి అరు రోజుల జైలు శిక్ష

**–మరో నలుగురికి రూ 10 వేలు చొప్పున జరిమానా**

అశ్వరావుపేట టౌన్ సూర్య మేజర్ న్యూస్)–అశ్వరావుపేట పరిధిలోని ఇటీవల చేసిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో నలుగురు పట్టు పడ్డారు. పట్టుబడ్డ వారిలో అశ్వారావుపేట కు చెందిన కల్లెపూడి అశోక్ కు అరు రోజులు జైలు శిక్ష విధించగా మరో నలుగురు నిందితులకు ఒక్కొక్కరికి రూ 10వేలు చొప్పున జరిమానా దమ్మపేట జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బి భవాని రాణి విధించారు. ఈ సందర్భంగా ఎస్హెచ్ఓ యయాతి రాజు మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా చేస్తున్నామని మద్యం సేవించి వాహనం నడిపితే ఉపేక్షించేది లేదని తెలియజేశారు.




## రోడ్డు ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం

**భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా చెక్కు అందజేత...**

భద్రాచలం, ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ )– ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రెండు కాళ్లు నుజ్జు అయిన భద్రాచలం పట్టణానికి చెందిన లక్కోజు ప్రసాద్‌కు, వసుధ ఫౌండేషన్ సభ్యులు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. లక్కోజు ప్రసాద్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. ఆయనకు కుటుంబ సభ్యులు ఎవరూ లేని నేపథ్యంలో మిత్రులు వసుధ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాసరాజును సంప్రదించారు. వెంటనే స్పందించిన వసుధ ఫౌండేషన్ తరఫున రూ. 7,000 ఆర్థిక సాయంగా చెక్కును భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా బాధితుడి మిత్రుడు రాజుకు అందజేశారు. అనంతరం భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని చాటుతాయని అన్నారు. అవసరమైన సమయంలో ముందుకు వచ్చే దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ, కుటుంబ అండదండలు లేని లక్కోజు ప్రసాద్‌కు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. చికిత్స ఖర్చులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మరింత సహాయం అవసరమని పేర్కొన్నారు. దాతలు తన ఫోన్ పే నంబర్ 9989549634 ద్వారా సహాయం అందించవచ్చని తెలిపారు. చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో అమ్మ ఆశ్రమం వ్యవస్థాపకులు మృతి

**–30మంది వృద్దులు ఒంటరివరయ్యారని విలపిస్తున్న ప్రజానీకం**

**– నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జారే, జూపల్లి ప్రమోద్, దండాబత్తుల నరేష్**



అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)– అశ్వారావుపేటలో తల్లి,తండ్రి భారమై వదిలేసిన,ఎవరు లేక పట్టించుకునే నాథుడు లేక,ఒంటరి అవుతున్న ఎంతోమంది నిస్సహాయకులకు నేనున్నానంటూ భరోసా ఇచ్చి ఒక అడుగు ముందుకేసి అమ్మ సేవ సదనం పేరుతో వృద్ధాశ్రమం సుమారు గత 15సంవత్సరాల పైనుండి నడిపిస్తున్న కూరపాటి అనసుర్య అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఎంతోమంది వృద్ధులను చేరదీసి వారి మంచి, చెడుల్లో,ఆలనా పాలనా చూసుకునే,అమ్మ ఇంకా లేదని వృద్దులు బోరున విలపించారు. ఎన్నో ఏళ్లుగా ఆమె కలగన్న ప్రభుత్వం ద్వారా ఆశ్రమం నిర్మించుకోవాలి దానికి స్థలం కావాలి అని కలగన్న కోరిక స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ద్వారా నెరవేరింది. కానీ దానిని స్వీకరించటానికి ఆమె లేరు. ఆయన సరే వృద్ధులను అనాథలను చెయ్యం మేము ఆశ్రమాన్ని కొనసాగిస్తాం అని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జారే తో మాట్లాడి హామీ ఇచ్చారు. ఏదైతేనేం వృద్దులు సేవలో ఎన్నో ఏండ్లు గడిచిన కూరపాటి అనసూయ ను కాడసారి చూపుకై ఎంతో మంది చూసి,ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



## వేసవి కార్యాచరణలో భాగంగా 5 ఎం.వి.ఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టిజిఎన్పిడిసిఎల్) వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలో శుక్రవారం కీలక అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టింది. కొత్తగూడెం డివిజన్ గుండాల ఆపరేషన్ సెక్షన్ పరిధిలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ మామకన్నులో ప్రస్తుతం ఉన్న 3.15 ఎం.వి.ఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 5 ఎం.వి.ఏ సామర్థ్యంతో కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్ (పిటిఆర్) ను ప్రతిష్ఠించి, 3.15 ఎం.వి.ఏ నుండి 5 ఎం.వి.ఏకి సామర్థ్యాన్ని పెంచుతూ విజయవంతంగా చార్జ్ చేసినట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ జి. మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఈ మాట్లాడుతూ, పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్య పెంపుతో వినియోగదారులకు ఎటువంటి అంతరాయం లేకుండా మరింత నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడానికి ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా వేసవికాలంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఈ సామర్థ్య విస్తరణ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఈ రంగస్వామి, వెంకటేశ్వర్లు, ఏడీఈ రాంబాబు, ఏఈ నరసింహాములు, జగదీశ్, నజీరుద్దీన్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## భద్రాచలానికి పాదయాత్రగా మహిళలు

**–ప్రారంభించిన మారగాని శ్రీనివాసరావు..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –మండల కేంద్రంలోని మెయిన్ రోడ్, చిరునగర్ మహిళలు– భక్తులు భద్రాచలంలోని రామాలయానికి పాదయాత్రగా శుక్రవారం తరలివెళ్లారు. హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అప్రమత్తంగా పాదయాత్ర చేయాలని, భద్రాచలం సీతారామచంద్రస్వామి దర్శనానికి అన్నప్రసాదానికి ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేస్తానని, మార్గమధ్యంలో ఏమైనా ఇబ్బందులు కలిగితే వెంటనే ఆయనను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు భూక్యా కుమారి, పానుగంటి రాఘవులు, మహిళలు, ఎమ్మెస్సార్ యూత్ సభ్యులు, తదితరులున్నారు.

# సిపిఎం పార్టీకి రాజీనామా చేసిన కొండపల్లి శ్రీధర్

## కార్పొరేషన్ లోని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వెల్లడి.



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం డిస్టిక్ డెవలప్మెట్ ఫోరం ఆధ్వర్యంలో గురువారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో కొండపల్లి శ్రీధర్ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని అంతర్గత కారణాలు, అనివార్య పరిస్థితులలో సిపిఎం పార్టీ సభ్యత్వానికి పార్టీ జిల్లా కమిటీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలో గోదావరి, కిన్నెరసాని, తదితర జీవనదులు, సింగరేణి బొగ్గు, కేటీపీఎస్,బిటిపియస్ విద్యుత్తు మరో పక్క ఉన్నత చదువులు చదివిన మరియు శ్రమ చేసే కార్మికులు ఉన్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం వల్ల జిల్లా వెనకబడి ఉందన్నారు. ప్రధానంగా జిల్లా హెడ్ క్వార్టర్ గా ఉన్న పాల్వంచ, కొత్తగూడెం లలో వ్యాపారాలు లేక షాపులు వెలవెలబోతున్నవని, వ్యాపారులు అద్దెలు కట్టుకోలేక, నిరుద్యోగులు ఉపాధి లేక తల్లడిల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఎన్ ఎం డి సి, ఏపీ స్టీల్ లాంటి మూతపడిన పరిశ్రమలను తెరిపించనైనా తెరిపించాలని లేదా అన్ని వనరుల పుష్కలంగా ఉన్న జంట నగరాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఎరువుల ఫ్యాక్టరీ, సిమెంట్ ఫ్యాక్టరీ, థర్మల్ పవర్ ప్లాంట్, వ్యవసాయఆదరిత మిర్చి, పత్తి పుష్కలంగా ఉన్న జిల్లాలో వస్త్ర పరిశ్రమ లు ఏర్పాటు చేస్తే వేలాది మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. కార్పొరేషన్ లో బడి పోయిన నివసించే అత్యధిక డివిజన్లో ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి నిధులు కేటాయించి అవి అభివృద్ధిపదంలోకి తీసుకురావాలని, విపరీతమైన ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు, జిల్లా అభివృద్ధికి బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, రైతులు పండించే పత్తి,మిర్చి, ధాన్యం తదితర పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలన్నారు. వీటి సాధనకై భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజానీకాన్ని కలుపుకొని ఉద్యమాలు నిర్వహించి జిల్లా సమగ్ర అభివృద్ధికి పూనుకుంటానని తెలియజేశారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి మండలం గంగారం పంచాయతీ సంపత్నగర్ లో కొండపై వెలిసిన వేంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా శుక్రవారం నిర్వహించారు.ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తలు కొండపల్లి రాజగోపాలకిషన్ రజిత దంపతులు, ఆలయ అర్చకులు అక్కినపల్లి సోమాచార్యులు, అర్చకులు శ్రీరంగం అజయ్ సాయి చక్రి చార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణ వేడుకలను విజయవంతం చేశారు. శుక్రవారం ఉదయం సుప్రభాతసేవ, యాగశాల అర్చన, స్వామి వారి కల్యాణ మండప ప్రవేశం, కల్యాణ మహోత్సవం, అనంతరం అన్న ప్రసాద వితరణ ఇస్లావత్ బాలు నాయక్, ఇందుమతి దంపతులు చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మీ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐ ఎఫ్ టి యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి

## – గోడ పోస్టర్లతో విస్తృత ప్రచారం



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)– మార్చి 1వ తేదీన కే సముద్రంలో జరిగే ఐఎఫ్ టియు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని ఐఎఫ్ టుయు రాష్ట్ర సహాయ కార్యదర్శి బానోతు రామ్ సింగ్ కోరారు. ఈ మేరకు పట్టణంలోని పెట్రోల్ బంక్ లేబర్ అడ్డ లో,ఇల్లందు మండలంలోని పెంకు ప్యాక్టరీ లలో గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బానోతు రాంసింగ్ మాట్లాడుతూ కార్మికుల హక్కులు,సమస్యల పరిష్కారం కోసం నిరంతరం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్ టి యు) పోరాడుతుందన్నారు. దేశంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వాలు ఎలాంటి హక్కులు కల్పించకుండా చేస్తూ వారి శ్రమను పారిశ్రామిక వేత్తలకు, బడావ్యాపారస్తులకు దోచిపెట్టే విధంగా కార్మిక చట్టాలను సవరణ చేస్తున్నాయని ఆయన అన్నారు.సంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఉన్నటువంటి హక్కులను సైతం కాలరాచే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని,అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న 44కార్మిక చట్టాలను రద్దు చేసి 4లేబర్ కోడ్ లు గా సవరణ చేసిందని అన్నారు.ఈ కార్మికచట్టాల సవరణ వల్ల కార్మికుల వేతనాలు పెంచుకోవడం కోసం గాని,హక్కులను,సదుపాయాలను సాధించుకోవడం కోసం యజమానులను అడిగే హక్కుని కోల్పోయే అవకాశం ఉంది.యజమానులు ఏమిచెప్పుతే అదే అమలు అయ్యే విధంగా,యజమానులకు అనుకూలంగా కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం సవరణ చేసిందన్నారు.కార్మిక చట్టాల సవరణ ను వ్యతిరేకిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని గత ఆరు సంవత్సరాలుగా దేశ కార్మిక వర్గం మొత్తం అనేక ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం మాత్రం ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తుందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు ఖండించాలని,దేశ కార్మిక వర్గం మొత్తం ఐక్యంగా హక్కుల సాధన కోసం ఉద్యమించాలని,2026మార్చి1న కేసముద్రం లో జరుగు భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు)రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లన్న,లక్ష్మీ, రాంబాబు, రమణ. శంకర్, శ్రీరాములు, శ్రీను, బజారి సురేష్, పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఇద్దరు పంచాయతీ కార్యదర్శులకు ఘన సన్మానం ఎంపీడీవో



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు 317 జీవో ప్రకారం తమ సొంత జిల్లాలకు బదిలీ అయ్యారు. అశ్వాపురం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న డి. మల్లేష్, మొండికుంట పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న ఈ. ప్రవీణ్ గత నాలుగు సంవత్సరాలుగా తమ పరిధిలో ప్రజలకు విశేష సేవలు అందించారు.వారి సేవలను గుర్తిస్తూ అశ్వాపురం ఎంపీడీవో కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ముత్యాలరావు, యూడీసీ పద్మావతి శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ "ప్రజలకు అంకితభావంతో సేవలందించిన మల్లేష్, ప్రవీణ్ తమ కొత్త స్థానాల్లో కూడా అదే విధంగా ప్రజాభిమానాన్ని సంపాదించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది , మరియు కార్యదర్శులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన యువకుడికి ఘన సత్కారం



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా నైపుణ్యానికి సరైన ప్రోత్సహం అందితే గిరిజన యువత అద్భుతాలు సృష్టించవచ్చని స్థానిక ఎస్సై సోమేశ్వర్ అన్నారు.మండల పరిధిలోని చింతోలగుంపు గ్రామానికి చెందిన గొగ్గెల సాయి ఇటీవల జరిగిన సీఎం కప్ వాలీబాల్ పోటీలలో జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పోలీస్ స్టేషన్ కార్యాలయంలో శుక్రవారం ఎస్సై సోమేశ్వర్ వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు కన్నయ్య,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వాసం శ్రీనాథ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నైపుణ్యత వెలికి తీయడమే ఎఫ్ ఎల్ ఎన్ బాలమేళా

### –మర్కోడు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బాబులాల్

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–ప్రతి పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థుల మేధస్సు నైపుణ్యత సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఎఫ్ఎల్ఎన్ బాలమేళా కార్యక్రమం దోహదపడుతుందని మర్కోడు కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబులాల్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల పరిధిలోని మర్కోడు కాంప్లెక్స్ పరిధిలో గల ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రాంగణంలో బాలమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంప్లెక్స్ పరిధిలో మర్కోడు ఎంపీపీ ఎస్ పాఠశాల చెందిన మూడు నాలుగు, ఐదు తరగతిల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడంతో ప్రథమ బహుమతి బాసంత్ ససిత్, మనోహర్,సాత్విక్ విద్యార్థులు ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ పాఠశాల హెచ్ఎం అగ్గి రామకృష్ణ, ఉపాధ్యాయులు చంద్రావు,హరినాథ్, రమేష్, విజయ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ నాయకులపై బి ఆర్ ఎస్ కార్యకర్తలు దాడి యత్నం

### –పలువురిపై కేసు నమోదు – సీఐ అశోక్ రెడ్డి




అశ్వాపురం, సూర్య(మేజర్ న్యూస్)–మండలపరిధిలోని ఆనందాపురం గ్రామంలో రాజకీయ ఉద్రిక్తతలు మళ్లీ తలెత్తాయి. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ పూస అనిల్ ఫిర్యాదు మేరకు కొందరు బీఆర్ఎస్ కార్యకర్తలపై అశ్వాపురం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.వివరాల్లోకి వెళితే, అదే గ్రామానికి చెందిన ఊసాఅనిల్ కుమార్, లంకమళ్ల కొండలరావు, రమేష్లు ఒక కేసు విషయంలో పోలీస్ స్టేషన్‌కు గురువారం రాత్రి 8:30 వెళ్లి తిరిగి వస్తుండగా, సూదిరెడ్డి గోపాల కృష్ణారెడ్డి, ఏనుగుల సత్యనారాయణ, కాట్రాజ్ కొండలరావు, ముత్యాల సత్యనారాయణ మరికొందరు వారిని అడ్డగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని దుర్భాషలాడుతూ, దాడి చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు.గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని, తమకు ప్రాణహాని ఉన్నదని బాధితులు పోలీసులకు తెలియజేశారు. రాజకీయ విభేదాలు వ్యక్తిగత దాడుల వరకు వెళ్లడం ఆందోళనకరమని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.బాధితుల ఫిర్యాదు మేరకు అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

సూర్య
www.suryaa.com
శుక్రవారం 27 ఫిబ్రవరి 2026

# అభివృద్ధిని చూసి ఓర్వలేక మంత్రుల పై విమర్శలా

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 27 :**

ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ, ఇతర రాజకీయ పక్షాలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నాయని కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు పేర్కొన్నారు. కల్లూరు పురపాలకు సంఘం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మీడియాతో మాట్లాడుతూ భూదాన్ భూముల విషయంలో హైకోర్టు సూచనల మీరకే ప్రభుత్వ యంత్రాంగం తమ బాధ్యతను నెరవేర్చిందని అన్నారు. ఇందులో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు ఎటువంటి ప్రమేయం లేదని స్పష్టం చేశారు. భూదాన్ భూముల ఇల్లు కూల్చివేత సంఘటనలో ఎవరికైనా అన్యాయం జరిగితే నిజమైన పేద వారి అందరికీ పక్కా గృహాలు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ విషయంలో మంత్రుల పై అనవసర ఆరోపణ చేస్తే సహించబోమని హెచ్చరించారు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ మాట్లాడుతూ మొన్న జరిగిన ఎన్నికల్లో సైబర్ నేరగాళ్లు సాగ లేదని వారు ఉచితంగా వచ్చిన డబ్బుతో ఎన్ని ప్రయోగాలు చేద్దామని ఎంత ప్రయత్నించినా అట్టి సైబర్ నేరగాల డబ్బు ప్రభావాలను ప్రజలు పూర్తి స్థాయిలో తిరస్కరించి మునిసిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్క ఓటరు కూడా బ్రహ్మరథం పట్టారని ఉస్మాన్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు అంతే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ యే ప్రతి మున్సిపాలిటీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసిందని ఉస్మాన్ తెలిపారు ఇకనైనా బీర్ ఎస్ పార్టీ నాయకులు వెకిలి సెస్టలు మానాలని అయినా



ధ్వజమెత్తారుసోషల్ మీడియా పై కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులకు ఫిర్యాదుఖమ్మంలోని భూదాన్ భూములలో వాస్తవాలు వక్రీకరించి రెచ్చగొట్టే వ్యాకలు చేసిన సోషల్ మీడియాపై కల్లూరు కు చెందిన ప్రజాప్రతినిధులు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు సోషల్ మీడియాకు సంబంధించి మన తొలి వెలుగు పాటు ఇతర సోషల్ మీడియా పై చట్టరీత్యా తెగిన చర్యలు తీసుకోవాలని కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ కల్లూరు ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు వేణుగోపాల స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ ధారా రంగ కల్లూరు కాంగ్రెస్ టౌన్ కమిటీ అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన వార్డు కౌన్సిలర్లు సంతకాలు చేసి ఫిర్యాదు పత్రం పోలీసులు అందజేశారు కార్యక్రమంలో కల్లూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్, నాయకులు పెద్ద పోయిన శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు బీరవల్లి మాధవరావు దాసరి సుధారాణి జిల్లెల్ల స్వాతి భాస్కర్ రెడ్డి పెద్ద బోయిన నరసింహారావు ఖమ్మంపాటి రాధా, భూక్యరాంబాయి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దంపతులు ఆదేశాల మేరకు మిషన్ భగీరథ పనులు వేగవంతం



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 27 :**



మున్సిపాలిటీ కార్యాలయం పక్కన భారీ పైప్ లైన్ జి పి ఓ హెచ్ బి ఆర్ నుండి సుమారుగా జంక్షన్ వరకు 50 మీటర్ల ఎత్తు పనులు చేసి పైపులైన్ శుక్రవారం సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ దంపతులు ఆదేశాల మేరకు మిషన్ భగీరథ ప్రాజెక్టు మేనేజర్ ఎల్ కె రెడ్డి చొరవతో పైపు లైన్ మరమ్మతులను శుక్రవారం చేయటం జరిగింది మిషన్ భగీరథ ఎస్సి ,ఈఈ, డిఈ, ఏ ఈ ల పర్యవేక్షణలో భాగంగా కల్లూరు మున్సిపాలిటీ కమిషనర్, మేనేజర్, చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ సహాయ సహకారాలతో యుద్ధ ప్రాతిపదికన ఈ మిషన్ భగీరథ పనులు వేగవంతం చేసి వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు దాహార్తిని తీర్చే క్రమంలో భాగంగా ఈ పనులు ముమ్మరం చేస్తున్నట్లు వారు తెలిపారు అందుకుగాను ఓ ప్రక్కన మిషన్ భగీరథ కార్మికులకు గత నాలుగు నెలల నుండి వేతనాలు రాక నాన అవస్థలు పడుతున్న కూడా వారు మాత్రం వేతనాలు గురించి ఆలోచించకుండా ప్రజలు సౌకర్యార్థం కోసమే ఈ మరమ్మతులు చేపట్టామని అదే కాక ఒకటి రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో నీళ్లు సరఫరా చేయటం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు పైప్ లైన్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు

# అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రతిపక్ష నాయకులపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు

## - 4వ రోజుకు చేరిన శాంతియుత నిరసనలో వేజండ్ల సాయి



ఖమ్మం ప్రతినిధి సూర్య (మేజర్ న్యూస్) ప్రజల సమస్యలపరిస్కారం కొరకు వారి హక్కుల గురించి ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై సమాధానం చెప్పటం చేతకాని బిజెపి ప్రభుత్వం అకారణంగా కేసులు బనాయిస్తుందని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీ ప్రభుత్వంపై మండిపడ్డారు.అఖిల భారత కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులుఉదయభాను చిభ్ అరెస్టు నిరసనగా డిల్లీలో చేస్తున్న శాంతియుత నిరసన 4వ రోజుకు చేరింది..కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యూవజన అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ పాల్గొని మాట్లాడుతూ భారత దేశ పౌరుల హక్కులను పణంగా పెట్టి ప్రపంచ దేశాలతో మోడీ ప్రభుత్వం చీకటి ఒప్పందాలు చేసుకుందని,ఈ వైఖరిని తప్పుపడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు కక్ష పూరితంగా వ్యవహరిస్తూ అఖిలభారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను చిబ్ ను ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా,ఎటువంటి ఆధారాలు లేకుండా గత ఐదు రోజుల క్రితం అరెస్టు చేసి ఇప్పటి వరకు విడుదల చేయకపోవడం నిరంకుశ పాలనకు అద్దం పట్టినట్లుందని హెద్దవ చేశారు.ఈ అరెస్టుకు నిరసనగా గత నాలుగు రోజులు నుండి న్యూఢిల్లీలోని యువజన కాంగ్రెస్ కార్యాలయంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి తో కలిసి ఖమ్మం బృందంతో ఆందోళన చేస్తున్నామని,ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరి విడనాడి అఖిల భారత యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయభాను చీబ్ ను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.బిజెపి ఇదే మొండివైకరి వ్యవహరిస్తే రెండు రోజుల్లో జంతర్ మంతర్ వద్ద ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని సాయికుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో స్టేట్ సెక్రటరీ జెర్రిపోతుల అంజనీ, ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ తదితరులు నాయకులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ పాఠశాలలో త్రాగు నీటి సమస్య పరిష్కారం

## -17 వ వార్డు పుర కౌన్సిలర్ కనపర్తి శ్యామల రాజ్ కుమార్ కోరిక మేరకు,-పుర చైర్మన్ కు ధన్యవాదాలు తెలిపిన శ్యామల రాజ్ కుమార్ దంపతులు



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 27 :**

మున్సిపల్ పరిధి 17 వ వార్డులోని అంబేద్కర్ నగర్ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని యువ మహిళా కౌన్సిలర్ కనపర్తి శ్యామల రాజ్ కుమార్ అధికారుల దృష్టికి ఇట్టి విషయాన్ని గత మూడు రోజుల క్రిందట తీసుకు వెళ్లడం జరిగింది అట్టి విషయం పై చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు గురువారం సిబ్బందిని హుటా హుటీనా పాఠశాలకు పంపించడం జరిగింది ఈ మేరకు శ్యామల రాజకుమార్ చైర్మన్ కు వారు తెలిపిన సమస్యను వేణు వెంటనే పరిష్కరించి అట్టి పరిష్కారానికి పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టారు ఇట్టి విషయం పై స్పందించిన పుర చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ కు కనపర్తి శ్యామల రాజకుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అందులో భాగంగా ఈ సమస్యను పరిష్కరించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది శ్యామల రాజ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# గేటు రేలకాయలపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి

## చేస్తున్న సర్పంచ్ మంగాబన్సీ,ఉప సర్పంచ్.. కోటేష్..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి 27ఊసింగరేణి మండలంలో గేటు రేలకాయలపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధికై గ్రామ సర్పంచ్ మంగా బన్సీ,ఉప సర్పంచ్ కోటేష్ గ్రామ పెద్దలు కుమార్ ,సుధాకర్,మోహన్,కరీం,మూడ్ వీరన్న పోయి వివిధ పనుల గురించి అనగా సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు కొత్త తాగునీటి బోరు గ్రామపంచాయతీలో గల స్కూల్ కి చుట్టూ ప్రహరీ గోడ గురించి మరియు చేనికి వెళ్ళు దారుల గురించి గ్రామంలో కొన్నిచోట్ల వీధి స్తంభాల ఏర్పాటు గురించి వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. దానికి స్పందిస్తూ ఎమ్మెల్యే ..



# మానవ మనుగడ సైన్సుతోనే

- సైన్స్ తోనే సమాజ ప్రగతి.
- చిన్ననాటి నుంచే లక్ష్యం ఏర్పరచుకోవాలి.
- సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.
- విశ్వశాంతి లో ముగిసిన సైన్స్ వారోత్సవాలు.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సైన్స్ తోనే సమాజ ప్రగతి ఆధారపడి ఉందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం ( ఫిబ్రవరి 28) పురస్కరించుకొని విశ్వశాంతి విద్యాలయంలో నిర్వహి ంచిన సైన్స్ వారోత్సవాలు శుక్రవారం నాటితో ముగిశాయి. ముగింపులో భాగంగా విద్యార్థులు రూపొందించిన సుమారు 200 రకాల అంశాలను సైన్స్ ఎక్స్పోలో ప్రదర్శించారు. ఎగ్జిబిషన్ ప్రారంభిం చిన అనంతరంవిశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వ రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... ప్రయోగాల ద్వారా, నేర్చుకోవడం వలన విద్యార్థులలో అవగాహన శక్తి, తెలుసు కోవాలనే కోరిక, సైన్స్ పట్ల ఆసక్తి, ప్రాజెక్టు చేయగలననే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచె ఒక లక్ష్యం ఏర్పరచుకొని దాని సాధనకు కృషి చేయాలని సూచించారు. సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా బేగం కమల్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలతమాట్లాడుతూ మానవ మనుగడ సైన్స్ తోనే ముడిపడి ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి సైన్స్ పట్ల అవగాహన అవసరమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కమల్ పాష, వార్డ్ కౌన్సిలర్ అపర్ణ తదితరులు విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి వారిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం సత్యనారాయణ, అవినాష్ ఉపాధ్యా యులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వీర బ్రహ్మంగారి ఆలయ పూజ శంకుస్థాపనలో 12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత



**వైరా సూర్య ఆర్ సి :-**

వైరాలోని శ్రీ హరిహరసుత అయ్యప్ప క్షేత్రం శాస్త్ర నగర్ లో శ్రీ జగద్గురు పోతు లూరివీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ పూజా శంకుస్థాపన జరిగింది ముందుగా వేద పండితుల సమక్షంలో 13 మంది ఆలయ ట్రస్ట్ మెంబర్స్ దంపతులు పీఠం మీద కూర్చొని శాస్త్రవేత్తంగా పూజలు నిర్వహించి శంకు పూజకు పాలాభిషేకం చేసి ప్రతిష్ ఠించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 12 వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ హాజరై నవధాన్యాలువేసి కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు కౌన్సిలర్లను అభినందించి సత్కరించారు శంకుస్థాపన కార్యక్రమాల్లో అర్చకులు గోత్రనామాలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అందించారు.

# శాంతినగర్ అంగనవాడి కేంద్రంలో పిల్లలకు పలకలు బ్యాగ్స్ పంపిణీ

- నిరుపయోగంగా ఉన్న బోరు పునరుద్ధరణ
- అంగన్వాడీ కేంద్రానికి కిటికీలు వితరణ





**వైరా సూర్య ఆర్ సి :--**

వైరా లోని శాంతినగర్ లో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు ఆధ్వర్యంలో పిల్లలకు పలకలు స్కూల్ బ్యాగ్స్ శుక్రవారం అందించారు అంగన్వాడి కేంద్రానికి కిటికీలు లేని కారణంగా అవసర నిమిత్తం నాలుగు కిటికీలను అందించారుఅదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా అంగన్వాడి కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న మంచినీటి బోరును అధికారులతో మాట్లాడి పునరుద్ధరించారు బోర్న్ ను పునరుద్దించటం పట్ల ఆ వార్డు ప్రజలు కౌన్సిలర్ వరలక్ష్మిని శ్యాం బాబు అభినందించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ వరలక్ష్మి మాట్లాడుతూ 20 వార్డులో కావలసిన మౌలిక సదుపాయాలను అందిస్తామని వార్డులో మంచినీటి సమస్య డ్రైనేజీ రహదారుల మరమ్మత్తు చేయించుట తన ముఖ్య ఉద్దేశం అని ఆమె ఈ సందర్భంగా తెలిపారు ప్రతి బజారులో చెత్తాచెదారం పడవేయకుండా మున్సిపాలిటీ చెత్త బండిలో వేయించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి వార్డులో ప్రతిరోజు పర్యటిస్తానని వార్డు సమస్యలను దగ్గరుండి చూసి పరిష్కరించే విధంగా ప్రజల సహకారంతో కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్ వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు20వ వార్డు ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకుడోత్ బిఖ్య ఎస్ కే రహీం పండు ఎస్కే రజిద్ గుగులోతు లక్ష్మీబాయి దుర్గా విజయ్ గడ సందుల దర్గయ్య తేజ రవి తేజ సైదులు కొమ్ము భాస్కర్ భానోత్ బావ సింగ్ కిషోర్ పాల్గొన్నారు.

## కౌన్సిలర్ చొరవతో బోరు ఏర్పాటు

- కృతజ్ఞతలు తెలియజేసిన ప్రజలు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఈనెల 17న కమిషనర్ కు ఏదులాపురం మున్సి పాలిటీ 32వ వార్డులోని స్మశాన వాటిక లోని సమస్యలపై ఆ కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు మున్సిపాలిటీ నుంచి శు క్రవారం నూతన మంచి నీటి బోరును ఏర్పాటు చేశారు. తొలుత కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ దండి రంగారావు, సిపిఐ మున్సిపాలిటీ నాయకులు వెన్న భాస్కర్, మామిడి శంకర్ రెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు గణపరపు ఉపేందర్, యువజన సంఘం సభ్యులు ఏర్పుల లింగయ్య, మామిడాల కిరణ్, రెడ్డి బోయిన వెంకటేష్, దొంతగాని ఉపేందర్, మొగిలి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముజ్జుగూడెంలో ఈద్గా (సంగే బునియాద్) శంకుస్థాపన చేసారు ....

- రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెంలోని మస్జిదే సాది పక్కన సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో ఈద్గా ప్రార్థనా స్థలం సంగే బునియాద్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్ర మానికి రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆర్పీవీ ఫౌండర్ మరియు జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.స్థానికంగా ముస్లిం సమాజానికి ప్రధాన ప్రార్థనా స్థలంకు ఆనుకొని ఉన్న మస్జిదే సాది సమీపంలో ఈ ఈద్గా నిర్మాణం జరగడం వల్ల పండుగల సందర్భంగా ఈద్ నమాజ్‌లకు విస్తృతమైన సౌకర్యం కలుగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ముజ్జుగూడెం యూనిట్ అధ్యక్షులు షేక్ ఖాజా మియా,షేక్ జానీ మియా,చోట ఖాజా,ఉస్మాన్,యాకూబ్ అయాన్ తదితరులు పాల్గొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నజీరుద్దీన్, నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని, ఖమ్మం పట్టణ టూ టౌన్ బాధ్యులు అల్లాహ్ బకాష్ మరియు ఇతర ప్రముఖులు ఈ సందర్భంగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన బాధ్యతలను స్థానిక నాయకులు, సంఘ సభ్యులు స్వీకరించి విజయవంతంగా నిర్వహించారు.ఈద్గా నిర్మాణం పూర్తయిన తర్వాత నేలకొండపల్లి మండలంలోని యావత్ ముస్లిం సమాజానికి ఈ స్థలం ఎంతో ఉపయోగకరంగా ఉండనుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మికపరమైన అద్భుత కార్యక్రమానికి సహకరించి న వారందరికీ రాజ్యాంగ పరిరక్షణ వేదిక స్థానిక నాయకత్వానికి మరియు గ్రామ మైనారిటీ సోదరులకు గ్రామస్తులకు సయ్యద్ సాదిక్ అలీ అభినందనలు తెలిపారు.

## భూదాన్ భూముల ఆక్రమణలో తొలగించిన ఇండ్లవారి సర్వే..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అర్హులైన పేదవారికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది
- తొలగించబడిన ఇండ్లకు సంబంధించిన వారు సర్వే కు సహకరించాలి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఈ నెల 24న ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామ భూదాన్ భూముల ఆక్రమ ణలో తొలగించబడిన ఇం డ్లకు సంబంధించి, వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వేను వెం టనే చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తొలగించబడిన ఇండ్లకు సంబంధించిన వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టుటకు జిల్లాలోని 14 మంది తహాశీల్దార్లకు ఆదేశాలు జారీచేసినట్టు కలెక్టర్ అన్నారు. ఇట్టి సర్వే అత్యంత త్వరితగతిన పూర్తిచేయుటకు తహాశీల్దార్లకు కలెక్టర్ ఆదేశాలు జారీచేసినట్టు తెలిపారు.

సామాజిక, ఆర్థిక సర్వే పూర్తయిన తర్వాత అర్హులైన వారికి ప్రభుత్వాదేశానుసారం నివాస స్థల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు చర్యలు చేపడతామన్నారు. తొలగింపబడిన ఇండ్లకు సంబంధించిన వ్యక్తులు, వారి వారి గ్రామాల్లో అందుబాటులో ఉండి, సర్వేకు సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

# ముందస్తు జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాల నివారణ

## - ఖమ్మం పోలీస్ కమిషనర్ - సునీల్ దత్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ముందస్తు జాగ్రత్తలు పాటించడంతోనే రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్ఠాత్మకంగా పోలీసుశాఖ రూపొందించిన 'అరైవ్.. అలైవ్' ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రియదర్శని ఇంజనీరింగ్ కాలేజ్ లో విద్యార్థులకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదల్లో గాయపడిన వారు కుటుంబ పోషణకు పడుతున్న ఇబ్బందులు, అనుభవాలను బాధితులు పంచుకున్నారు. విద్యార్థులు ఆటో డ్రైవర్లు ఆటో యూనియన్లు, లారీ యూనియన్లు,కళాశాల అధ్యాపకులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సురక్షితంగా గమ్యానికి నిర్వహిస్తున్నఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివరించారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, మీడియా, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.చలికాలంలో దట్టమైన పొగమంచు కారణంగా రోడ్డు, ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులు, జంతువులు, ట్రాఫిక్ సిగ్నల్స్ సరిగ్గా కనిపించవు. ముందున్న వాహనం లేదా ఆగి ఉన్న వాహనం ఎంత దూరంలో ఉందో అంచనా వేయడం కష్టమవుతుంది. ఈ నేపథ్యంలో, డ్రైవర్లు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చని, వాన కాలం, చలి కాలంలో డ్రైవర్లు తీసుకోవలసిన కీలక జాగ్రత్తలు

**1.ముందుగానే ప్రయాణం మొదలు పెట్టండి**

పొగమంచు వలన ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి గమ్యస్థానానికి చేరుకోవాల్సిన సమయాన్ని దృష్టిలో ఉంచుకొని, నిర్ణీత సమయం కంటే కొద్దిగా ముందుగానే బయలుదేరండి. తొందరపాటును నివారించడం ద్వారా డ్రైవింగ్ పై ఏకాగ్రత పెరుగుతుంది.

**2.అతివేగం, ఓవర్ టేకింగ్‌కు దూరంగా ఉండండి**

ముందున్న వాహనాలు, రోడ్డు స్పష్టంగా కనిపించనందున అతివేగం, ఓవర్ టేకింగ్ అత్యంత ప్రమాదకరం. వేగంగా వెళ్లడం వలన వాహనం నియంత్రణ (కంట్రోల్) తప్పే ప్రమాదం ఉంది. ఓవర్ టేకింగ్ చేసేటప్పుడు ఎదురుగా ఉన్న వాహనం ఎంత దూరంలో ఉందో అంచనా వేయడం కష్టం.

**3.లో-బీమ్ లైట్లనే వాడండి**

పొగమంచులో హై-బీమ్ లైట్ల నుండి వచ్చే కాంతి విచ్ఛిన్నమై, ఎదురుగా చూడటం మరింత కష్టమవుతుంది. కాబట్టి, తప్పనిసరిగా లో-బీమ్ (ూశీష-దీవఎఎ) హెడ్‌లైట్లను మాత్రమే వాడండి. ఫాగ్ లైట్లు (ఖీశీస్త్ర ూఱస్త్రష్ట్రం) ఉన్న యెడల, వాటిని కూడా ఉపయోగించాలి. ఇది మీ వాహనం ఎంత దూరంలో ఉందో ఇతరులకు స్పష్టంగా తెలుపుతుంది.

**4.సురక్షిత దూరాన్ని పాటించండి**

ముందు ఉన్న వాహనానికి, మీ వాహనానికి మధ్య తగినంత సురక్షిత దూరాన్ని (Safety Distance) ఉంచండి. దీనివలన ముందు వాహ నం సడన్ బ్రేక్ వేసినా, అంచనా తప్పినా దాన్ని ఢీకొట్టకుండా నివారించవచ్చు.

**5.నిర్దేశించిన లేన్లలోనే నడపండి**

ఇష్టం వచ్చినట్లు లేన్ క్రమశిక్షణ లేకుండా నడపడం వలన ముందున్న వాహనాలను గుర్తించడం కష్టమవు తుంది. నిర్దేశించబడిన లేన్లలో మాత్రమే వాహనాన్ని నడపండి.

**6.కిటికీ అద్దాలను కొద్దిగా దించండి**

వాహనాన్ని నడిపేటప్పుడు కిటికీ అద్దాలను కొద్దిగా దించడం వలన (పాక్షికంగా తెరవడం), పొగమంచు ఒకేదగ్గర కేంద్రీకృతం కాకుండా విచ్ఛిన్నమవుతుంది. దాని వలన డ్రైవర్ దృష్టి మెరుగు పడుతుంది.

**7.ఎక్కువ పొగమంచు ఉంటే వాహనం ఆపండి**

కొన్నిసార్లు పొగమంచు తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ముందు ఉన్న వాహనాలు, రోడ్డు సరిగ్గా కనిపించకపోతే, గమ్యస్థానానికి వెళ్లాలనే తొందరలో తప్పులు చేయకుండా, సురక్షిత ప్రదేశంలో కాసేపు వాహనాన్ని ఆపివేసి, మళ్లీ ప్రయాణం కొనసాగించండి.

**8.అద్దాలను శుభ్రంగా ఉంచుకోండి**

పొగమంచు అద్దాలను కవర్ చేయడం వలన డ్రైవర్ దృష్టి తగ్గుతుంది. మీ వాహనం యొక్క ముందు, వెనుక కిటికీ అద్దాలను శుభ్రంగా ఉంచుకోండి. అవసరాన్ని బట్టి వైపర్లను, డీఫ్రాస్టర్లను వాడుతూ అద్దాలను స్పష్టంగా ఉండేలా చూసుకోండి.

**9.ఇండికేటర్లను ముందుగా ఉపయోగించండి**

మీరు ఎటువైపు వెళుతున్నారో వెనుక వచ్చే వాహనానికి ముందుగానే తెలిసేలా ఇండికేటర్లను (×అఅఱఎ్ఝశీతీ శ్రీఱస్త్రష్ట్రం) ముందుగా ఉపయోగించండి. వెనుక వచ్చే డ్రైవర్లకు నిర్ణయం తీసుకోవడానికి తగినంత సమయం ఇచ్చేలా సంకేతం అందించండి.

**10.సడన్ బ్రేకింగ్ నివారించండి**

చలికాలంలో రోడ్డు తడిగా ఉండి, వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఎక్కువ. బ్రేకులను నెమ్మదిగా, జాగ్రత్తగా అప్లై చేయండి. సడన్ బ్రేకులు వేయడం వలన వాహనం అదుపు తప్పే ప్రమాదం ఉంది. నిర్దిష్టమైన వేగంతో వాహనాలను నడపడం ద్వారా స్కిడ్ కాకుండా నివారించవచ్చు. తెలంగాణ పోలీసు శాఖ చేసిన ఈ సూచనలను ప్రతి వాహనదారుడు తప్పక పాటించి, తమ ప్రయాణాన్ని సురక్షితంగా, విజయవంతంగా ముగించాలని విజ్ఞప్తి.ఈ కార్యక్రమంలో ర్ టీ ఓ జగదీష్, ఏసీపీలు తిరుపతి రెడ్డి, రమణమూర్తి, శ్రీనివాసులు, కాలేజ్ చైర్మన్ నవీన్,సిఐలు మురళి, రాజు, సంజీవ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే భద్రాచలం శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ తలంబ్రాలు

## -ఆర్.టి.సి రీజనల్ మేనేజర్ ఏ.సరిరామ్



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**
శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరగబోయే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ తలంబ్రాలను భక్తులకు ఇంట్టి వద్దనే అందజేయాలని ఆర్టీసీ లాజిస్టిక్ విభాగం నిర్ణయించింది. మార్చి 27 న భద్రాచలంలో అత్యంత వైభవంగా జరగబోయే శ్రీరామనవమి వేడుకలను దృష్టిలో ఉంచుకొని వివిధ కారణాల వల్ల భద్రాచలం కు వెళ్లలేని భక్తుల కొరకు దేవదాయ శాఖ సహకారంతో ఇంటి వద్దకు కళ్యాణ తలంబ్రాలను చేరవేయబడునని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఏ. సరిరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో విశిష్టత కలిగిన ఈ తలంబ్రాలు ప్యాకెట్లు పొందాలనుకునే భక్తులు ఆన్లైన్లో ఞఞ్.స్త్రంతీఎశ్రీశీస్త్రఱర్‌అఎం.స్త్రశీజ.ఱఅ నందు, ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కార్గో సెంటర్లయందు 151 రూపాయలు చెల్లించి బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ విధంగా బుక్ చేసుకున్న తలంబ్రాలను కళ్యాణోత్సవం అనంతరం భక్తుల ఇంటి వద్దకే చేరవేయబడునని తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ ను ఖమ్మం కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిప్యూటీ ఆర్.ఎం. యు. రాజ్యలక్ష్మి, ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్, ఎకౌంట్స్ ఆఫీసర్ జ్యోత్స్న, పర్సనల్ ఆఫీసర్ శ్యామలాదేవి కార్గో సిబ్బంది పాల్గొన్నారు. బుకింగ్ వివరాలకు ఖమ్మం: 9154298583మధిర , సత్తుపల్లి ,9154298585కొత్తగూడెం, ఇల్లందు:915 4298582,భద్రాచలం, మణుగూరు: 9154298586 సంప్రదించగలరని తెలిపారు.


**NAME CHANGE DECLARATION**

I, **Shaik Nurjahan Begam,** W/o **Shaik Yakub Jani,** R/o H.No. 2-1-457, Gutta Mallaram, Manuguru (Bhadradri Kotha gudem District), Telangana, hereby declare that I shall henceforth be known as **Shaik Nurjahan Begam** and not as **Shaik Noor Jahan Begam,** which is mentioned in my husbandµs passport. I declare that both the names refer to one and the same person.

# మార్చి1న అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి ఉత్సవాలు

## --ముఖ్య అతిథిగా హాజరు కానున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు




ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్,)

అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మార్చి 1 మాజీ ఉప రాష్ట్ర పతి ఎం.వెంకయ్య నాయుడు హాజరు కానున్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు దుద్దుకూరు వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మం నగరంలో స్థానిక కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఈ మాట్లాడుతూ, అటల్ బిహారీ వాజ్ పేయి మహోన్నత వ్యక్తిత్వం, సిద్ధాంతాలు, ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిని అందించాలని, సమాజంలో విలువలతో కూడిన రాజకీయ అవసరాన్ని ప్రజలకి తెలియజేయడానికి ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మార్చి 1వ తేదీ ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు స్థానిక ఎస్ ఆర్ గార్డెన్స్ లో అటల్ జీ కి అక్షర నిరాజనం అనే కవితా సంకలనాన్ని ఆవిష్కరించడానికి తెలుగు బిడ్డ, మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని, ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామరెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావు, మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్, బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, జాతీయ సమరసత వేదిక కళా విభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్, ప్రముఖ కవి ఉస్మానియా యూనివర్సిటీ మాజీ ఆచార్యులు కసిరెడ్డి వెంకటరెడ్డి, బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవికి వాసుదేవరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, ఈ సభలో పాల్గొంటారన్నారు. అదేవిధంగా ఈ సభా కార్యక్రమానికి స్వాగత కమిటీ అధ్యక్షుడిగా కాటమనేని రమేష్ వ్యవహరిస్తారన్నారు. ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి మందడపు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అజాతశత్రువు అయిన అటల్ జీ కి అంజలి ఘటించడానికి జాతీయవాదులు, అటల్ బిహారి వాజ్ పేయి అభిమానులు, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విచ్చేసి జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కవి పండితులకు సన్మానం అదేవిధంగా (ఘనమైన మన ఖమ్మం) నృత్య రూపకాన్ని మరియు అటల్ జీ కి నివాళి గేయాన్ని వెంకయ్య నాయుడు ఆవిష్కరిస్తారన్నారు. ఈ సందర్భంగా అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, వడ్లమూడి సురేష్, కోశాధికారి మల్లెంపాటి రమేష్, కార్యదర్శి యాలగందుల మధు, పోతుల చంద్రశేఖర్, తవిడబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయమైన శివపార్వతుల కళ్యాణం..

## -ముఖ్యఅతిథిగా హాజరైన ఇల్లందు ఎమ్మెల్యేకోరం కనకయ్య దంపతులు..

## -శివనామస్మరణతో మారు మ్రోగిన ఆలయ ప్రాంతం..

## - వైభవంగా శివపార్వతులకళ్యాణం

కామేపల్లి సూర్య (మేజర్ న్యూస్)..



మండల పరిధిలోని పండితాపురం గ్రామంలోపరమశివుని అనుగ్రహంతో శివ కృప కటాక్షాలు కోసం నిర్మించిన పవిత్ర శివాలయంలో రామలింగేశ్వర జాతర ఘనంగా ప్రారంభమైంది. శుక్రవారం రాత్రి 12 గంటలకు ఆలయ పూజారి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. సింగరేణి సర్కిల్ ఇన్స్పెక్టర్ సాగర్ ఆధ్వర్యంలో కామేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ జాతరకు ప్రతిష్ట బందోబస్తులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సర్పంచ్ డి.అనురాధ ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు. గ్రామ పెద్దలు మద్దినేని రమేష్ బాబు. మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు యాదవ్. కొమినేని శ్రీనివాసరావు. తోటకూరి భద్రయ్య. మూడు కృష్ణ ప్రసాద్. దండగల దేవేందర్. అంబటిపూడి శ్రీనివాసరావు. దొడ్ల వేణు. జన్నారపు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తొలివెలుగు రఘు పై చర్యలు తీసుకోవాలి

## - మంత్రి తుమ్మలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తొలి వెలుగు రఘు పై సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసిన సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబ్ తొలివెలుగు రఘు పై చర్యలు తీసుకోవాల్సిందిగా సత్తుపల్లి పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు శుక్రవారం నాడు సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు గత 40 సంవత్సరాల నుండి రాష్ట్ర జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జీవితం తెరిచిన పుస్తకం అని ఎప్పుడు అభివృద్ధి గురించి ఆలోచించే తుమ్మల పై రఘు చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలుపుతూ సత్తుపల్లి సిఐ కి కాంగ్రెస్ నాయకులు లికిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు .ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు శివ వేణు వినుకొండ కృష్ణ కృష్ణయ్య చీకటి రామారావు చీకటి రంగారావు ఉమా గోపి శీను తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

# నాయకన్ గూడెంలో పీవీ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

కుసుమంచి సూర్య మేజర్ న్యూస్....







మండలంలోని నాయకన్ గూడెంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపూడి వీరన్న నూతనంగా నిర్మించిన 'పీవీ (పవన్)ఫంక్షన్ హాల్'ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ప్రత్యేక పూజల అనంతరం రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వసతులు ఉండటం సామాజిక కార్యక్రమాలకు దోహదపడుతుందని అన్నారు. వివాహాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించేందుకు ఈ ఫంక్షన్ హాల్ ఎంతో ఉపయోగప డుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీగ్రామ అధ్యక్షుడు గొల్లపూడి వీరన్న, సూర్య కళ దంపతులు, వారి కుటుంబ సభ్యులు ఎంపీని సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంచరి సైదమ్మ కొండల్, ఉపసర్పంచ్ భీష్మాచారి, మండల నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, కొమురెల్లి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి, నాయకులు కంచర్ల వీరారెడ్డి, కంచర్ల పవన్ రెడ్డి, మైనారిటీ నాయకులు ఎండి. జహంగీర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు వెలుగుమట్లలో మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్ పర్యటన

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



వెలుగుమట్ల భూబాధితులకు భరోసా కల్పించేందుకు భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మల్కాజిగిరి లోకసభ సభ్యుడు ఈటెల రాజేందర్ శనివారం ఉదయం 11 గంటలకు ఖమ్మం రానున్నారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఈటెల రాజేందర్ బాధితులతో ముఖాముఖి సమావేశం కానున్నారు. క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న కష్టాలను నేరుగా అడిగి తెలుసుకుంటారు. పార్టీ పక్షాన బాధితులకు అండగా ఉంటామని కొండంత ధైర్యాన్ని నింపనున్నారు. వారికి చట్టబద్ధంగా పూర్తి న్యాయం జరిగేలా అవసరమైన అన్ని వేదికలపైనా పోరాటానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేయనున్నారు. అడుగడుగునా బాధితులకు రక్షణ కవచంలా నిలబడతామని ప్రకటించనున్నారు. బాధితుల పక్షాన నిలబడి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నెల్లూరు కోటేశ్వరరావు కోరారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గా డా డాక్టర్ కే.వి.కృష్ణారావు ఎన్నిక

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :


Dr. K.V.KRISHNARAO

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గా డా . కే.వి. కృష్ణారావు ను ఎన్నికచేస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ ప్రకటించారు. తనికి ఇచ్చిన ఈ పదవి పట్ల డా.కే.వి. కృష్ణా రావు సంతోషము వ్యక్తం చేస్తూ , పదవిని ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు కి ప్రత్యేక ధన్యవాదాలను ,కృతజ్ఞతల ను తెలియ చేశారు. ముమ్ముందు రెట్టింపు ఉత్సాహం తో తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం,వారి సంక్షేమం కోసం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయించడం కోసం పోరాడుతానని అన్నారు.

# కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో

-భూదాన్ భూముల విషయంలో కేటీఆర్ వాస్తవాలు తెలుసుకోకుండా రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన బాలసాని లక్ష్మీనారాయణ ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సీనియర్ కార్పొరేటర్ కమర్తపు మురళీ

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేఖరుల సమావేశంలో శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు, సీనియర్ కార్పొరేటర్ కమర్తపు మురళీ లు మాట్లాడుతూ భూదాన్ భూములపై ప్రతిపక్షాలు తలా ఒకమాట చెపుతున్నాయన్నారు..పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ వాళ్ళు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన విమర్శించారు..జిల్లా మంత్రులను మూర్ఖుల ఒటున్న కేటీఆర్ అతి పెద్ద మూర్ఖుడని ఆయన మండిపడ్డారు..గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం లో పరిష్కారం చేయకపోవడం వల్లే ఇప్పుడు ఈ విషయం రాద్ధాంతం అయిందని ఆయన అన్నారు..ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ భూములకు పరిష్కారం చూపించబోతుందని ఆయన పేర్కొన్నారు..జిల్లా మంత్రులు పేదలకు వ్యతిరేకం కాదని ఆయన చెప్పారు..ఇందిరమ్మ రాజ్యంలో వారు మంత్రులుగా ఉండి పేద ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని ఆయన తెలిపారు. దళారుల మాటలు విని ఇక్కడ నివాసం ఉంటున్న వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి ప్రభుత్వం మంచి దారి చూపించే ప్రయత్నం చేస్తోందని ఆయన చెప్పారు..అర్హత ఉన్న వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.ప్రతిపక్షాలు ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలి కానీ ఇలా పేద ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన చెప్పారు.మూడు సంవత్సరాలు ఇక్కడే ఉండండి అని బి.ఆర్.ఎస్ నాయకులు వచ్చి మోస పూరిత మాటలు చెపుతున్నారని వారిలాగా మోసం చేసే ప్రభుత్వం కాదని ఆయన అన్నారు..ఇళ్ళు కోల్పోయిన అర్హులైన పేదలకు ప్రభుత్వ స్థలంలోఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమిని ప్రజా అవసరాలకు ఉపయోగిస్తామని ఆయన చెప్పారు.భూదాన్ భూముల్లో పేదల నుండి డబ్బులు వసూలు చేసిన వారిని శిక్షించాలని కలెక్టర్ ను కోరడం జరిగిందని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మేయర్ పునుకొల్లు నీరజ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి,మూడుముంతల గంగరాజు యాదవ్ బచ్చలకూరి నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు..



# జాతీయ రబ్బీ పోటీల్లో కందిమళ్ల సాయి ప్రహర్షిని కాంస్య పతకం

-జాతీయ స్థాయిలో పతకం సాధించడం తమ కుటుంబానికే కాదు,

-తమ గ్రామానికీ గర్వకారణం :

-సాయి ప్రహర్షిని తల్లి దండ్రులు కందిమళ్ల ఉమా మహేశ్వర రావు- సరిత

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్





చింతకాని మండలం చిన్నమండవ గ్రామానికి చెందిన కందిమళ్ల సాయి ప్రహర్షిని 9వ తరగతి తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల లో ఖమ్మం గర్ల్స్-1 చదువుతుంది తనతో పాటు మిగతా విద్యార్థినులు జాతీయ స్థాయి రబ్బీ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి, జిల్లాకు గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కాంస్య పతకాన్ని సాధించడం ప్రత్యేకంగా నిలిచింది. శారద ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ పాఠశాల విద్యార్థినులు ఇటీవల తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన సౌత్ జోన్ ఇండియా ఉమెన్స్ రబ్బీ లీగ్ పోటీల్లో పాల్గొన్నారు. అండర్-15 విభాగంలో జాతీయ స్థాయిలో మూడవ స్థానాన్ని సాధించి కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు.విజయంతో పాఠశాలకు చేరుకున్న విద్యార్థినులను ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఖమ్మం జిల్లా రబ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ జూనియర్ బాలికల విభాగంలో మొత్తం 11 మంది క్రీడాకారిణులు ద్వితీయ స్థానాన్ని సాధించగా, అందులో కందిమళ్ల సాయి ప్రహర్షిని కూడా భాగస్వామిగా ఉండటం విశేషమైంది.ఈ సందర్భంగా సాయి ప్రహర్షిని తల్లిదండ్రులు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే ఆమెకు క్రీడలపై ఆసక్తి ఉందని, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కృషి చేస్తూ ఈ స్థాయికి చేరుకుందని ఆనందం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో పతకం సాధించడం తమ కుటుంబానికే కాదు, తమ గ్రామానికీ గర్వకారణమని తెలిపారు.గ్రామీణ ప్రాంత బాలికలు జాతీయ స్థాయిలో రాణించడం ద్వారా తమ సత్తా చాటారని, ఇది భవిష్యత్తులో మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పీ.ఈ.టి ప్రేమారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ శ్రీమతి ఎజె అరుణకుమారి, విజిలెన్స్ అధికారి కె. సీతారాములు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీజన్ అభియాన్ ఏ.పి తెలంగాణ రాష్ట్రాల డిసిసి జిల్లా అధ్యక్షుల శిక్షణా

-తరగతుల్లో జిల్లా రాజకీయ నేపథ్యం పై ప్రసంగించిన నూతి సత్యనారాయణ గౌడ్

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):



ఏడవ రోజు శిక్షణా తరగతులకు హాజరైన అఖిల భారత ఎస్ సి, ఎస్ టి చైర్మన్, సి డబ్ల్యు సి సభ్యులు కొప్పుల రాజును జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మర్యాద పూర్వకం గా కలిశారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా రాజకీయ నేపథ్యం పై నూతి సత్యనారాయణ గౌడ్ ప్రసంగించారు.ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణా తరగతుల ఏడవ రోజున అతిదిగా హాజరైన కొప్పుల రాజు సుమర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ గారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పోరాటాల పురిటి గడ్డ అని భూస్వామ్య వ్యతిరేక పోరాటం, రైతు ఉద్యమం ఇలా అనేక పోరాటాలకు పెట్టని కోట అని,ఒకప్పుడు కమ్యూనిస్టుల కంచుకోట గా ఉండేదని క్రమేపి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కంచుకోటగా మారటానికి అనేక మంది నాయకుల,కార్యకర్తల త్యాగఫలం ఉన్నదని శిక్షణలో భాగంగా ఖమ్మం జిల్లా రాజకీయాలపై ప్రసంగించారు.

# గోపాలరావుపేటలో కన్నులపండుగగా సీతారాముడి కల్యాణం

- అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏఆర్ ఏఎస్ఐ ఇంటూరి శేఖర్ రావు దంపతులు...

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..



మండలంలోని గోపాలరావుపేట గ్రామంలో ఉన్న శ్రీ సీతారామా ఆజనేయ (సంతాన సీతారామ) దేవస్థానంలో ఈనెల 26 నుంచి శ్రీవారి తిరుకల్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ నిర్మాణ కర్త, ఏఆర్ ఏఎస్ఐ ఇంటూరి శేఖర్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10గంటలకు శ్రీ సీతా సమేత శ్రీరాముడి తిరు కల్యాణ వేడుక కన్నుల పండువగా జరిగింది. వందలాది మంది భక్తులు శ్రీ సీతారాముడి కల్యాణం వేడుకను కనులారా తిలకించారు. విశ్వావసునామ సంవత్సరం, పాల్గుణ మాసం ఏకాదశి పునర్వసు నక్షత్రం సుముహూర్తానా స్వామి వారి తిరు కల్యాణాన్ని అర్చకులు రఘునాథచార్యులు, ముడుంబ శ్రీమన్నారాయణ చార్యులు ఘనంగా జరుపించారు. అనంతరం మధ్యాహ్నం 12గంటల నుంచి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేరగా ఏఎస్ఐ శేఖర్ రావు ప్రారంభించారు. భక్తులు , స్వామి వారి ఆశీర్వాద తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ పై కేసులు బీజేపీ కుట్ర

-హమ్ ఆద్మీపార్టీ పాలేరు ఇంచార్జీ పసుమర్తి

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పై తప్పుడు కేసులు బీజేపీ కుట్రేనని ఆంఆద్మీపార్టీ పాలేరు ఇంచార్జీ పసుమర్తి శ్రీనివాస్ పేర్కొన్నారు.మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఢిల్లీ లిక్కర్ స్కామ్లో కేజ్రీవాల్ న్యాయస్థానం క్లీన్చిట్ ఇచ్చిందని అన్నారు.నీతి, నిజాయితీగా ఉన్న వారిని దెబ్బతీయాలని బీజేపీ అనేక కుట్రలు పన్నారని అన్నారు.కానీ ప్రజాస్వామ్యంలో న్యాయం గెలిచిందని పేర్కొన్నారు. న్యాయస్థానం తీర్పుతో బీజేపీ కి చెంప పెట్టు అన్నారు.బీజేపీ ని త్వరలోనే ఆఫ్ పార్టీ ఉడేస్తుందని అన్నారు. త్వరలో జరగనున్న 5 రాష్ట్రాలలో బీజేపీ కి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.రాజ్యాంగ వ్యవస్థలను వాడుకుని ప్రజల నిధులు దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్యం ను కూనిచేస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా బీజేపీ తీరు మారాలని... ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని సూచించారు.

# తొలివెలుగు రఘు పై చర్యలు తీసుకోవాలి

**– మంత్రి తుమ్మలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తొలి వెలుగు రఘు పై సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసిన సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబ్ తొలివెలుగు రఘు పై చర్యలు తీసుకోవాల్సిందిగా సత్తుపల్లి పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు శుక్రవారం నాడు సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు గత 40 సంవత్సరాల నుండి రాష్ట్ర జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జీవితం తెరిచిన పుస్తకం అని ఎప్పుడు అభివృద్ధి గురించి ఆలోచించే తుమ్మల పై రఘు చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలుపుతూ సత్తుపల్లి సిఐ కి కాంగ్రెస్ నాయకులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు .ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు శివ వేణు వినుకొండ కృష్ణ కృష్ణయ్య చీకటి రామారావు చీకటి రంగారావు ఉమా గోపి శీను తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో చేపట్టిన సత్యగ్రహ దీక్షలో

**–రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఢిల్లీ లో జరిగిన సత్యగ్రహదీక్ష లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజిని పాల్గొన్నారు.ఏఐ సమ్మిట్ సందర్భంగా యువజన కాంగ్రెస్ ను దేశ వ్యాప్తంగా దోషిగా చిత్రకరించే ప్రయత్నంలో అక్రమ అరెస్టు చేయటాన్ని నిరసిస్తూ ఢిల్లీ లో చేపట్టిన సత్యగ్రహ దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంజిని మాట్లాడుతూ...జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చీబ్ ను అక్రమంగా అరెస్ట్ చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ లో గత నాలుగు రోజులుగా దీక్ష లు చేపట్టినట్లు తెలిపారు. దశల వారీగా రాష్ట్రంలో కూడ ఆందోళన లు చేపడతామని పేర్కొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ఖమ్మంసూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం జిల్లాలో అన్ని గ్రామ పంచాయితీల నందు సమారు 2000 మంది పని చేయున్నాము. ఇట్టి మా సిబ్బంది వారి ఈ క్రింది విధముగా చూపించిన వాటిని పరిష్కరించగలని గ్రామపంచాయతీ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా పంచాయితీ ఏఒ గారికి వినతిపత్రం ఇవ్వనైనది

**గ్రామ పంచాయితీ కార్మికుల డిమాండ్స్**

గ్రామ పంచాయితీ కార్మికులకు పీఫ్. ఈ ఎస్సై.సౌకర్యం కల్పించాలి. మరియు ప్రభుత్వం నుండి రైతులకు ఇచ్చే భీమా ప్రకారం గ్రామ పంచాయితీ సిబ్బంది మరణించిన కూడా షరతులు (సహజ మరణమైన, యాక్సిడెంట్ వృక్తి కుటుంబానికి రూ.5,00,000/-లు (అక్షరాల అయిదు లక్షల రూపాయలు)లు ఇన్సురెన్స్ ఇవ్వాలి."గ్రామ పంచాయితీ పనిచేస్తూ వయో పరిమితి దాటిన మరియు చనిపోయిన స్థానంలో వారి కుటుంబ సభ్యులకే ఉద్యోగం వచ్చేటట్లు జివో. జారీ చేయాలి.సొంత కారణాలతో ఉద్యోగం మానేసిన వారి స్థానంలో వెంటనే కొత్తవారిని నియమించాలి. అలా కాకుండా వారి పని కూడా వేరే సిబ్బందితో చేయిస్తున్న ఉద్యోగిపై చట్టపరమైన చర్య తీసుకోవాలి. కరోనా సమయంలో కొంతమంది ఉద్యోగులకు రూ.10,000/-లు ఇవ్వలేదు. వారికి వెంటనే ఇప్పించగలరు.మల్టీపర్పస్ విధానాన్ని సవరించి పాత పద్ధతిలో కేటగిరి వలె విభజించి బిల్ కలెక్టర్ మరియు గుమస్తాలకి రూ.15,500/-లు మిగతా సిబ్బందికి రూ.12,500/-లు చెల్లించాలి .గ్రామ పంచాయితీ ఉద్యోగుల నియామకం లేదా తొలగింపు లలో పంచాయితీ పాలకవర్గం పాత్ర లేకుండా చెయ్యాలి. జిల్లా పంచాయితీ అధికారి గారి అనుమతి లేకుండా పంచాయితీ సిబ్బందిని తొలగించటం గాని చేయకూడదు అని కోరనైనది. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకులు పి. మల్లయ్య. మేకల మల్లికార్జున్ రావు. ముత్యాలరావు. మాగంటి రాజశేఖర్.మల్లేష్. మంగీలాల్. రాజగోపాల్. శ్రీకాంత్. బిక్షం, రామ్ సింగ్, సుక్కు , భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం చేయిస్తున్న

**–గ్రామ సర్పంచ్ బోయిన వేణు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని రాయగూడెం గ్రామంలో అంగనవాడి కేంద్రంలో ఉపాధ్యాయురాలు ఏర్పాటుచేసిన అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని అక్షరాభ్యాసాన్ని చేయిస్తున్న గ్రామ సర్పంచ్ బోయిన వేణు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ... అం గనవాడి కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న ఆహారాన్ని పరిశీలించి, ఆహారంతో పాటు విద్యను అభ్యసింప చేయాలని సూచించారు.అంగన్వాడి స్కూల్లో అర్హత కలిగిన పిల్లలను తల్లిదండ్రులు చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు,ఆయా తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గిరిజన గ్రామాలకు ఆధునిక వైద్యం

## : కంటైనర్ ఆసుపత్రులకు అత్యవసర వైద్య పరికరాల సదుపాయం





| | | | | |
|---|---|---|---|---|
| 1 | ELECTRIC WEIGHING SCALES (DIGITAL) | [illegible] | 1 | [illegible] |
| 2 | IV STAND | [illegible] | 1 | [illegible] |
| 3 | BP APPARATUS (DIGITAL) | [illegible] | 1 | [illegible] |
| 4 | GLUCOMACHINE DIGITAL WITH 5 MONTHS STRIPS | [illegible] | 1 | [illegible] |
| 5 | REVOLVING STOOL | [illegible] | 1 | [illegible] |
| 6 | EXAMINATION TABLE | [illegible] | 1 | [illegible] |
| 7 | STETHOSCOPE | [illegible] | 1 | [illegible] |
| 8 | HUB CUTTER | [illegible] | 1 | [illegible] |
| 9 | WEIGHT MEASURING SCALE | [illegible] | 1 | [illegible] |
| 10 | IRON RACKS | [illegible] | 1 | [illegible] |
| 11 | REFRIGERATOR | [illegible] | 1 | [illegible] |
| | Total | | 11 | |



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

అటవీ శాఖ, TGFDC eT]jáTT ITDA సంయుక్తంగా అటవీ మరియు మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడంలో కీలక అడుగు వేశాయి. DFO మార్గదర్శకత్వంలో ఖమ్మం – మొబైల్ హాస్పిటల్ కంటైనర్ను TGFDC నుండి CSR నిధులతో ఏర్పాటు చేశారు మరియు ఇప్పుడు PO ITDA ద్వారా అత్యవసర వైద్య పరికరాలు మరియు ఫర్నిచర్ను ఖమ్మం అటవీ శాఖ ఆధ్వర్యంలో కారే పల్లి మరియు సత్తుపల్లి పరిధిలోని రెండు ఏజెన్సీ గ్రామాలలో ఏర్పాటు చేసిన 'కంటైనర్ హాస్పిటల్ సబ్-సెంటర్లకు' ఈరోజు అందజేశారు.





**వైద్య సౌకర్యాలు పొందిన గ్రామాలు:**

రేలకాయలపల్లి గ్రామం: సింగరేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC) ప్రాంతం కింద.చంద్రయ్యపాలెం గ్రామం: గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం PHC) ప్రాంతం కింద.

**లక్ష్యం – గిరిజనుల ఆరోగ్య భద్రత:**

రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలోని గిరిజన ప్రజలు, వృద్ధులు మరియు పిల్లలు అత్యవసర చికిత్స కోసం కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన ఇబ్బందులను తొలగించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. ఈ కంటైనర్ ఆసుపత్రులకు అవసరమైన ప్రాణాలను రక్షించే పరికరాలు మరియు మౌలిక సదుపాయాలను అందించడం ద్వారా, స్థానిక ప్రజలకు వారి ఇంటి వద్దే సకాలంలో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ లభిస్తుంది. ఈ చర్యతో, సంబంధిత గ్రామాల ప్రజల ఆరోగ్య భద్రత మరింత బలోపేతం అవుతుందని ఖమ్మం అటవీ శాఖ స్పష్టం చేసింది.

**ప్రత్యేక ధన్యవాదాలు:**

ఖమ్మం అటవీ అధికారి కార్యాలయం తరపున, మారుమూల గ్రామాల్లో వైద్య మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ఈ వినూత్న కార్యక్రమ విజయవంతం కావడానికి గణనీయంగా దోహదపడిన ,TGFDC , ITDA ప్రాజెక్ట్ ఆఫీసర్ , వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు మరియు సిబ్బందికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

# శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవ ఆహ్వానం

**–అవిష్కరించిన అధికారులు,దాతలు**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరిఊదేవదాయశాఖ ఆధ్వర్యంలో కారేపల్లిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి (సంత)ఆలయంలో మార్చి1న నిర్వహించనున్న భూదేవి, శ్రీదేవి సహిత శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవ ఆహ్వాన బ్రోచర్ను గురువారం అధికారులు అవిష్కరించారు. సర్పంచ్ మేదరి వీరప్రతాప్(టోనీ) దేవదాయశాఖ ఇన్స్పెక్టర్ ఆర్ సమత, ఈవో వేణుగోపాలాచార్యులు చేతుల మీదిగా ఆహ్వాన బ్రోచర్ను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది హెూలీ సందర్భంగా స్వామివారి కళ్యాణోత్సవాన్ని దాత సహాయ సాకారాలతో దేవదాయశాఖ నిర్వహిస్తుందన్నారు. ఈ ఏడాది నిర్వహించే కార్యక్రమాన్నికి దాతలు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో జీపీ కార్యదర్శి నెహ్రు, ప్రముఖులు పగడాల మంజుల, సురేందర్ మనియార్, యర్రా నర్సింహారావు, మైప నర్సింహ, పెద్దమ్మ సత్యనాయణ, యర్ర సాయిప్రవీణ్, ఆలయ అధికారి ముడు మోహన్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు సకాలంలో అందడమే లక్ష్యం

- ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యం.
- నాణ్యత విషయంలో రాజీ పడకూడదు"
- పెండింగ్‌లో ఉన్న పనులకు నిధుల కొరత లేకుండా చూస్తాం,
- అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్;**

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యం. సత్తుపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి అని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అధికారుల సమీక్ష సమావేశం అన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ?సత్తుపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు సకాలంలో అందడమే లక్ష్యంగా ఉండాలి అని ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధిపై విజన్ పై మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులకు నిధుల కొరత లేకుండా చూస్తాం, కానీ నాణ్యత విషయంలో రాజీ పడకూడదు అని అధికారులను హెచ్చరించారు. ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏం పి డి ఓ లను ఆదేశించారు. ఎండలు ముదిరే లోపే 'మిషన్ భగీరథ' ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు నియోజకవర్గంలోని ప్రతి ఆవాస ప్రాంతాన్ని సందర్శించి, నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి



ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ?రబీ పంట కోత తరుణంలో రైతులు ధాన్యం అమ్ముకోవడానికి ఇబ్బంది పడకుండా, కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పించాలని సూచించారు. "రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది, గన్నీ బ్యాగుల కొరత అనే మాటే వినిపించకూడదు" అని స్పష్టం చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ కూలీలకు పని వేళల్లో వెసులుబాటు కల్పించాలని, పని ప్రదేశాల్లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ వంటి సౌకర్యాలు కూడా పరిశీలించాలని అధికారులకు సూచించారు. ప్రతి అధికారి తమ పరిధిలోని పనులపై వారానికోసారి ప్రగతి నివేదిక సమర్పించాలని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, మిషన్ భగీరథ శాఖల ఉన్నతాధికారులు, నియోజకవర్గంలోని అన్ని మండలాల మరియు ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# భూదాన భూములు నిరుపేదలకే దక్కాలి

## -ముగ్గురు మంత్రులు తక్షణమే స్పందించి బాధితుల కు న్యాయం చేయాలి.

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు దశాబ్ద కాలం కిందట నుండి గూడు లేని పేదలందరూ కలిసి భూదాన భూముల్లో ఇల్లు నిర్మించుకుంటే వారికి కనీస వసతులు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వం, అప్పుజెప్పకపోగా ఆ భూమి నుండి పేదలను ఖాళీ చేయించి పెద్దలకు అప్పుజెప్పే దురుద్దేశంతో పేదలపై ప్రభుత్వం,పోలీస్ వీరుచుకుపడటం ఏమిటని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి జూ.రంగారావు ప్రశ్నించారు. శుక్రవారం నాడు జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరావు అధ్యక్షుతన జరిగిన జిల్లా ముఖ్యుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ఖమ్మం పేదలకు ఇల్లు ఇస్తానని ఎన్నికల నాడు హామీ ఇచ్చిన ప్రభుత్వం ఉన్న ఇల్లులు కూల్చడం ఏమిటని ఆయన మండిపడ్డారు. కనీసం పేదలకు నోటీసులైన ఇవ్వకుండా , దశాబ్దాల కాలంగా నివాసం ఏర్పాటు చేసుకుని చిన్నాచిత పనులతో కుటుంబాలు పోషణం చేసుకుంటున్నా పేదల జీవితాలని బుగ్గి చేసే అధికారం ఏమిటి అని ఆయన అన్నారు . ప్రభుత్వ చర్య వలన పేదలకు తీరని అన్యాయం జరిగిందని ఆయన మండిపడ్డారు పాలకులు వాగ్దానాలను విస్మరించి ప్రజలను ఎందుకు శిక్షించారని ప్రశ్నించారు. భూదాన బోర్డు భూములు పేదలకు వ్యవసాయ ,నివాస యోగ్యత కోసమే ఇవ్వాలని అలాంటి అర్బన్ పరిధిలోని భూముల్లో పేదలు నివాసం ఏర్పాటు చేసుకుంటే వారిపై కక్ష



కట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధ్వంస చర్యలకు నష్టపోయిన భూదాన ఇళ్ల స్థలాల బాధితులకు అక్కడే డబల్ బెడ్రూం ఇల్లు నిర్మించి ఇవ్వాలని తక్షణ సాయం కింద ఐదు లక్షల రూపాయలు బాధితులకు అందజేయాలని డిమాండ్ చేశారు. పునరావాసం వెంటనే కల్పించాలని , నిజమైన బాధితుల లిస్ట్ వెంటనే తయారు చేసి , వారికి వెంటనే నష్ట పరిహారం, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు గుర్రం అచ్చయ్య సివైపుల్లయ్య జి.రామయ్య ఆవుల అశోక్ కొల్లేటి నాగేశ్వరరావు బందెల వెంకయ్య ఆర్ శివలింగం ఏ వెంకన్న శిరోమణి ఝాన్సీ మంగతాయి ఎం నాగేశ్వరరావు కమ్మకోటి నాగేశ్వరరావు తిమ్మిడి హనుమంతరావు కే శ్రీను లాజర్ ఆజాద్ పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఒలంపియాడ్ పరీక్షల్లో

## level-2 లో,116మంది విద్యార్థులు ప్రతిభ

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**



ఖమ్మం జిల్లా స్థానిక మామిళ్లగూడెం శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ఒలంపి యాడ్ పరీక్షలో 116 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటి విజయం సాధించారు ప్రతి విద్యార్థిలో ఏదో ఒక సబ్జెక్టులో నైపుణ్యం ఉంటుందని దానిని విద్యార్థి సాధన చేసినప్పుడే అది బయట పడుతుందని అందుకు ప్రతి ఒక్కరూ కృషిచేసి వారిలో ఉన్న తెలివితేటలను చూపించాలని పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్ , ప్రిన్సిపాల్ నీరజ, అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ ఉమా, ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి, ప్రైమరీ ఇంచార్జి రేణుక, విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కరుణగిరి యూత్ క్రికెట్ టోర్నీ బ్రోచర్ ఆవిష్కరించిన ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



కరుణగిరి యూత్ ఆధ్వర్యంలో మార్చి 1వ తేదీ నుంచి పాలేరు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్‌ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ పోటీలు కేంద్రీయ విద్యాలయ రోడ్ మైదానంలో జరుగనున్నాయి. టోర్నీ నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ యువనేత ఏనుగు మహేష్ ఆధ్వర్యంలో ఎంపీని వారి నివాసంలో కలసి బ్రోచర్‌ను విడుదల చేయించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఇటువంటి టోర్నమెంట్ల నిర్వహణ అవసరమని పేర్కొంటూ..పోటీలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో.. టోర్నీ నిర్వాహకులు అక్కిరాజు నరేష్, పీ.సంపత్, జి. శ్రీకాంత్, నాయుడు, పవెల్, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే శాఖ తీరు ఆక్షేపనీయం

## -పాత హద్దులకే పరిమితం కావాలి - సీపీఐ(ఎం)

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణిటకారేపల్లి పిబ్రవరిఊ సింగరేణి మండలం లోని కొన్ని గ్రామపంచాయతీ పరిధిలో డోర్నకల్ - భద్రాచలం రోడ్ రైలు మార్గంలో భూ సేకరణ విషయంలో రైల్వే శాఖ తీరు ఆక్షేపనీయంగా ఉందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు అన్నారు. డబ్లింగ్ లైన్ కోసం రైల్వే శాఖ పాత హద్దులకే పరిమితం కావాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వాసిత రైతులు గురువారం సింగరేణి తహసీల్ధార్‌కు వినితిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు నాగేశ్వరరావు మాట్లాడుతూ నిర్వాసిత రైతులకు సమాచారం ఇవ్వకుండా రైల్వే లైన్ కోసం గతం హద్దులు కాదని, కొత్తహద్దులు వేయటం తగదన్నారు. సింగరేణి రెవిన్యూ గ్రామ పరిధి నాన్ ఏజన్సీలో ఉండటం, రైల్వే లైన్ క్రింద భూములు కోల్పోతున్న రైతులు పేదవారు కావటంతో వారు అందోళన చెందుతున్నారన్నారు. నిర్వాసిత రైతులకు ఉన్నకొద్దిపాటి భూమి పోతే వేరే ప్రాంతంలో బహిరంగ మార్కెట్ రేట్ల ప్రకారం తిరిగి భూమి కొనుగోలు చేయటం కష్టమన్నారు. నిర్వాసిత రైతులకు పరిహారం విషయం తేల్చకుండా అదనంగా భూమిలో హద్దులు పెట్టటం మానుకోవాలని కోరారు. కలెక్టర్ జోక్యం చేసుకోని నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని వినతిలో కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) సింగరేణి మండల కార్యదర్శి కే.నరేంద్ర, నిర్వాసిత రైతులు ముండ్ల ఏకాంబరం, పాసిని నాగేశ్వరరావు, తురక నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు

## -గర్భిణీ స్త్రీలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి
## -పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, మంచి పుష్టికరమైన ఆహారం తీసుకోవాలని విశ్రాంత సిడిపిఓ ఉషారాణి, ఉదయశ్రీ,శివమ్మ గర్భిణీ స్త్రీలను కోరారు. శుక్రవారం నాడు ఖమ్మం అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని కొత్తూరు -2 కేంద్రములో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆరుగురు గర్భిణీ స్త్రీలకు ఘనంగా శ్రీమంతం నిర్వహించారు. అంగన్వాడీ ఉపాధ్యాయిని వాసిరెడ్డి శ్రీవెంకట నాగమణి అధ్యక్షతన సామూహిక శ్రీమంతాలు నిర్వహించగా అతిథులుగా హాజరైన విశ్రాంత సీడిపిఓలు ఉషారాణి, ఉదయశ్రీ,శివమ్మ లు కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేసి, వారు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలిపారు. పలు అంగన్వాడీ కేంద్రములకు ఫర్నిచర్ సమకూర్చి, సామూహిక శ్రీమంతాలు నిర్వహిస్తున్న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు స్త్రీ శిశు సంక్షేమశాఖ చరిత్రలోలిఖించదగినవని ఉషారాణి, ఉదయశ్రీ, శివమ్మ ల ప్రశంసించారు. కార్యక్రమంలో పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య, అంగన్వాడీ ఆయా సీతమ్మ,స్వతంత్ర భారతి, చిన్నారులు తల్లులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యమంటే ఇళ్లు కూల్చడమే నా...!



-భూదాన్ అక్రమార్కుల నిగ్గు తేల్చాలి

-కమ్యూనిస్టుల చరిత్ర యూట్యూబ్ వెబ్ పెయిడ్ బ్యాచ్ కి ఏం తెలుసు

-వామపక్షాల పోరాట ఫలితంగా నే ఖమ్మం లో కాలనీ ల ఏర్పాటు!

-నిర్వాసితులకు తక్షణ సహాయం కింద రూ లక్ష రూపాయలు ప్రకటించాలి,-ఇళ్లు కోల్పోయిన వారందరికీ న్యాయం చేయాలి

-విలేకర్ల సమావేశంలో వామపక్షపార్టీల నేతలునున్నా నాగేశ్వరరావు,దండి సురేష్, ఆవునూరి మధు,గోకినేపల్లి వెంకటేశ్వర్లు

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఇందిరమ్మ రాజ్యం అంటే కూలీ పనులు చేసుకుంటూ గూడు ఏర్పరుచుకున్న నిరుపేదల ఇళ్లను కూల్చి వారిని మెడ పట్టి గెంటి టివేయడమే ఇందిరమ్మ రాజ్యమా అని పలువురు వామపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు..ఇళ్ళ కూల్చి వేత సందర్భంగా ఎటువంటి నోటీసులు లేకుండా వారి సామాన్లు కూడా తీసుకోనివ్వకుండా 2వేల మంది పోలీసులను,వందలాది మంది అధికారులను ఏర్పాటు చేసి తెల్లవారు జామునుంచే కూల్చి వేయడం గాజ్రాయిల్ పై ఇజ్రాయిల్ చేసిన దమన కాండను గుర్తు చేసిందన్నారు.ఖమ్మం నగరంలోని సిపిఐ ఎం ఖమ్మం జిల్లా కార్యాలయం సుందరయ్య భవన్ లో శు క్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు .ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని వెలుగుమట్ల ప్రాంతంలో గల భూదాన్ భూముల్లో గత 10 సంవత్సరాల క్రితం నుంచి నిరు పేదలు పట్టాలు పొంది 600మంది నివసిస్తు న్నారని తెలిపారు.వారి అందరి ఇళ్లు కూల్చి వేయడం వల్ల వారు రోడ్డున పడ్డారని,విద్యార్థులు ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలను కూడా రాయ లేదన్నారు.2014నుంచి బడా బాబుల భూములను క్రమ బద్ధీకరణ చేస్తున్న ప్రభుత్వం పేదల ఇళ్లను ఎందుకు క్రమ బద్దీ కరించడం లేదని ధ్వజమెత్తారు.ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఆక్రమణలు చోటు చేసుకున్నాయనే అక్కడ వున్న నిరుపేదల ఇళ్లను కూల్చివేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వం వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు.మొత్తం 62 ఎకరాలలోని 32 ఎకరాలలో ఇళ్ళ ను కూల్చి 250 కోట్ల ఆస్తిని స్వాదీనం చేసుకొన్నామని గొప్పలు చెప్పుకుంటున్న వారు మిగతా స్థలం ఏమైనదో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.నిరు పేదలు ఆక్రమణ దారులు కాదని,కూలీ పనులు చేసుకుని అప్పులు తెచ్చుకొని ఇళ్లు నిర్మించుకునే వారన్నారు.అటువంటి వారి ఇళ్లను కూల్చివేసి ప్రభుత్వ ఆస్తిని కాపాడమని అధికారులు చెప్పడం సిగ్గు చేటన్నారు.జిల్లా కలెక్టర్ ప్రజల అధికారా లేక రియల్ ఎస్టేట్ వ్యాపార అని ప్రశ్నించారు.ఆయన సంఘటన పై చెప్పిన వివరాల ను పరిశీలిస్తే ఆ భూమి నీ ప్రభుత్వం బడా బాబులకు కట్టబెట్టే యోచనలో ఉన్నట్లు అనుమానాలు తలెత్తుతున్నాయని ఆరోపించారు.జిల్లా యంత్రాంగం నిస్పక్ష పాతంగా వ్యవహరించి నిర్వాసితులకు న్యాయం చేయాలని ,ప్రభుత్వ నిర్వాహకం వల్ల నిర్వాసితులు సర్వస్వం కోల్పోయి తినడానికి తిండి కూడా దొరకక అల్లాడుతున్నారని,వారికి తక్షణ సాయం గా లక్షరూపాయలు అందించాలని, ఇళ్లు కోల్పోయిన ప్రతీ ఒక్కరికీ అదే స్థలంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.



**కమ్యూనిస్టుల చరిత్ర పిల్లకాకులకు ఎం తెలుసు**

తెలంగాణ సాయుధ పోరాటం లాంటి,ముదిగొండ భూపోరాటం వంటి మహోత్తర పోరాటాల ద్వారా పేదలకు ఇళ్లు, స్థలాలు,భూములు సాధించినటువంటి కమ్యూనిస్టు పార్టీల చరిత్ర యూ ట్యూబ్ వెబ్ పెయిడ్ బ్యాచ్ కు ఏం తెలుస్తుందని వామ పక్షనేతలు మండి పడ్డారు.వామ పక్షాల పోరాటాలు లేకుండా వాళ్ళు మరణించకుండా,దెబ్బలు తినకుండా,నిర్బంధింప పడకుండా ఖమ్మం నగరంలో నీ పేదలు నివసించే రామనగుట్ట,దానవాయిగూడెం, రామన్నపేట, అగ్రహారం ,దంస లాపురం, వై ఎస్ ఆర్ కాలనీ వంటి కాలనీలు ఏర్పడ లేదని తెలిపారు.ఇందిరమ్మ పథకం కూడా తమ పోరాటాల వల్లనే వచ్చిందన్నారు.అటువంటి వామపక్ష పార్టీలపై యూట్యూబ్ వెబ్ ఛానల్ ఎల్లో జర్నలిస్టులు కొంత మంది కారుకూతలు తమ మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.చరిత్ర తెలియక పోతే తెలుసుకొని ప్రచారం చేయాలని,అంతేకాని ప్యాకేజీ లు తీసుకొని జర్నలిజం విలువలు దిగజార్చ వద్దన్నారు.లేనియెడల ప్రజలే తగిన గుణపాఠం జేబుతారన్నారు.

**ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా**

పేదప్రజల ఇళ్లు నిర్మించి ఇస్తాం..మాది ఇందిరమ్మ రాజ్యం అంటూ ప్రభాల్గాలు పలికే జిల్లా మంత్రులు సంఘటన పై ఎందుకు మౌనంగా ఉన్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.మంత్రులు నిర్వాసితుల పక్షాన నిలిచి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అప్పటి వరకు వారు ఎన్ని అడ్డంకులు సృష్టించినా,ఎటువంటి చర్యలు తీసుకున్నా నిర్వాసితులకు తాము అండగా ఉంటామని స్పష్టం చేశారు.ఈ విలేకర్ల సమావేశంలో ఆయా పార్టీల రాష్ట్ర,జిల్లా,నగర నాయకులు వై.విక్రం,మేకల శ్రీనివాస్,ఆవుల అశోక్ ,పాముల మోహన్, రాజు,జి.మస్తాన్,శంకర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిని కలిసిన ఎదులాపురం 20, 21 వార్డుల కౌన్సిలర్లు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని ఎదులాపురం మున్సి పాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ గూదె మల్లయ్య, 21వ వార్డు కౌన్సిలర్ కోటమర్తి సునీత కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మండల నాయకులు గోనె భుజంగ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని ఎంపీ నివాసానికి వెళ్లగా.. ఈ సందర్భంగా నూతన కౌన్సిలర్లను ఆయన అభినందించారు. ప్రజా పాలనలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేగర్ల రాములు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తొలి వెలుగు

**రఘు పై రఘునాథపాలెం మండలం పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసిన మండలం కాంగ్రెస్ నాయకులు.**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబ్ తొలివెలుగు రఘు పై చర్యలు తీసుకో వాల్సిందిగా రఘునాథపాలెం మండల కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు శుక్ర వారం రఘునాథపాలెం మండలం పోలీస్ స్టేషన్లో సిఐ కి ఫిర్యాదు చేశారు గత 40 సంవత్సరాల నుండి రాష్ట్ర జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జీవితం తెరిచిన పుస్తకం అని ఎప్పుడు అభివృద్ధి గురించి ఆలోచించే తుమ్మలపై రఘు చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలుపుతూ రఘునాథపాలెం మండలం సిఐ గారికి కాంగ్రెస్ నాయకులు లికిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలోరఘునాథపాలెం మండలం సీనియర్ నాయకులు మరియు అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు తుమ్మల అభిమానులు పాల్గొన్నారు

## బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డికి వినతి పత్రం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ కమిటీ జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వర రావు ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డికి వినతి పత్రం అందజేశారు . వెలుగుమట్ల భూదాన్ ట్రస్ట్ బోర్డు ప్రొసీడింగ్స్ ఆధారంగా 147, 148,149 సర్వే నంబర్లు గల భూమిలో ఇల్లు నిర్మించుకొని నివసిస్తున్న పేదల ఇండ్లను కూల్చివేసి వారిని నిలవ నీడ లేకుండా చేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని బిసి ఎస్సీ ఎస్టీ జేఏసీ భావిస్తుందని అన్నారు . అర్హులైన పేదలందరికీ భూదాన ట్రస్ట్ ఇచ్చిన భూమి భూమిలోనే ప్రభుత్వం తక్షణమే ఇల్లు కట్టించి ఇవ్వాలని గత 12 సంవత్సరాలుగా ఇల్లు నిర్మించుకొని ఉంటున్న సుమారు 1895 మందికి ఇండ్ల కూల్చివేత సమయంలో జరిగిన ఆస్తి నష్టానికి విలువ కట్టి వారికి నగదు రూపంలో చెల్లించి న్యాయం చేయాలని కోరారు .

నిలువ నీడ లేకుండా ఇండ్లు కోల్పోయిన వారందరికీ ఇల్లు నిర్మించే వరకు పునరావాసకేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వమే వారికి అన్ని ఖర్చులు భరించాలని పరీక్షల సమయంలో ఎంతో భవిష్యత్తు ఉన్న వారి పిల్లలకి వసతి భవనాలలో ట్యూటర్స్ ని పెట్టి పిల్లలకి చదువు చెప్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని అన్నారు . పేదల పట్ల అనుచితంగా ప్రవర్తించకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన తర్వాతనే




తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాంబాబు , రాష్ట్ర బాధ్యులు లింగన్న బోయిన లక్ష్మణ్ ముదిరాజ్ , కొర్లపాటి రాఘవులు , జిల్లా కో కన్వీనర్ కటకం వెంకటలక్ష్మి , జిల్లా కమిటీ సభ్యులు నాశ బోయిన నరేష్ ముదిరాజ్ , పంది రమేష్ , కన్నెగంటి రామాచారి తదితరులు పాల్గొన్నారు . దీనికంటే ముందు నిరాసితులైన బాధితులను అంబేద్కర్ భవన్ వద్ద వారిని కలిసి అర్హులైన వారందరికీ బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ ఖమ్మం జిల్లా కమిటీ అండగా ఉంటుందని సంఘీభావం తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు . ప్రజాస్వామ్యబద్ధంగా చేసే న్యాయమైన పోరా టానికి రాజ్యాంగబద్ధంగా మా మద్దతు ఎప్పుడు ఉంటుందని తెలియజేశారు

## ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన మన్నేపల్లి నరసింహారావు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



జిల్లా పరిషత్ ఉన్నత కో మ్మినేపల్లి పాఠశాలలో లో సోషల్ స్కూల్ అసిస్టెంట్ మన్నేపల్లి నరసింహారావుపదవీ విరమణ పొందా రు. ఈ సందర్భంగా ఆయనకు జరిగిన అభినందన కార్యక్రమంలో వివిధఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో అనేక మంది విద్యా ర్థులను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లిన వారి సేవలు మరువలేనివని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని నేటి ఉపాధ్యాయులు పనిచేయాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులు నరసింహారావు గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు , జిల్లా కార్యదర్శి రాందాస్ గారు మాజీ టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు గారు , మాజీ ప్రధాన కార్యదర్శి వీరబాబు గారు డి సి ఈ బి సెక్రటరీ కే వెంకటేశ్వర్లు కామేపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు ఎన్ శ్రీనివాసరావు జె వెంకటేశ్వర్లు కామేపల్లి మండల పి ఆర్ టి యు అధ్యక్ష కార్యదర్శులు పి రాములు ఎన్ వెంకన్న టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు గారు దేవేందర్ జక్కంపూడి కృష్ణ శేషయ్య గారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి జ్యోతి గారు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు..

# క్రీడల్లో యువత జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలి



**– రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**
**–నారాయణరావుపేటలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన కొత్వాల**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– నేటి యువత క్రీడల్లో తమ శక్తి సామర్ధ్యాలతో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని నారాయణరావుపేటలో యర్రపోతు పుల్లయ్య మెమోరియల్ కప్, సంతోష్ కుమార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్వంచ, ములకలపల్లి, బూర్గంపాడు, లక్ష్మీదేవిపల్లి (కొత్తగూడెం) మండలాల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నారు. శుక్రవారం ఈ పోటీలను కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉంటూ, క్రీడలపై ఆసక్తి కనబరచాలన్నారు. ప్రస్తుత సమాజంలో చదువు తో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరావు పేట ప్రీమియర్ లీగ్ నిర్వాహకులు, ఉప సర్పంచ్ యర్రపోతు సంతోష్ కుమార్, నాగారం దంతేలబోర ఎస్ సి కాలనీల సర్పంచ్ లలు స్వప్న, వెంకటరమణ, కాంగ్రెస్ నాయకులు జాలె జానకి రెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న గౌడ్, వై. వెంకటేశ్వరరావు ( వై. వి), మెంటెం రాము, పి. పవన్ కళ్యాణ్, లక్ష్మి నారాయణ, నారాయణరావు పేట పంచాయితీ బోర్డు సభ్యులు పి. వెంకన్న, మా. అక్షర కి. రంజిత్, గ్. హుస్సేన్, కిరణ్, వెంకటేశ్వర్లు, ప్రేమ్ చంద్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకురాలు మర్కోడు రెండో వార్డు సభ్యులు కెక్కెర్ల సునీత అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మర్కోడు గ్రామ ముస్లిం సోదరులకు శుక్రవారం మతసామరస్యానికి ప్రతీకగా సునీత రంజాన్ దీక్షలో ఉన్న ముస్లిం మత పెద్దలకు సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సాయి,రహీం, బూర్ణ రవి తదితరులు పాల్గొన్నారు.

# రేపే ఉచిత ఆర్తో పెడిక్ మెడికల్ క్యాంపు నిర్వహణ

**– వసుంధర షాపింగ్ మాల్ యజమాని తాటిపల్లి శంకర్ బాబు**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ప్రముఖ వసుంధర షాపింగ్ మాల్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో మార్చి 1వ తేదీన ఉచిత ఆర్థోపెడిక్ హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తాటిపల్లి శంకర్ బాబు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్తగూడెం పట్టణ పరిసర ప్రాంతాల్లో వివిధ కారణాల వల్ల మోకాళ్ల నొప్పులు, ఇతర ఆర్థోపెడిక్ సమస్యలతో బాధపడే వారికి ఉపశమనం కల్పించే విధంగా ఈ ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వసుంధర షాపింగ్ మాల్, వైశ్య ఫెడరేషన్ కొత్తగూడెం జిల్లా కమిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత ఆర్థోపెడిక్ మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్కు చెందిన శ్రీకర హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒకే ఒక్క రోజు 38 మోకాలు మార్పిడి శస్త్రసికిత్సలు విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ రాకేష్ కొమురవెల్లి స్వయంగా పాల్గొంటున్నట్లు తెలిపారు. మోకాళ్ల నొప్పులతో బాధపడే వారికి తమ వంతు కర్తవ్యం గా ఉపశమనం కలిగించటానికి ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ రాకేష్ కొమురవెల్లి, హైదరాబాద్ వారి సహకారంతో ఉచిత మెగా ఆర్థోపెడిక్ హెల్త్ క్యాంప్ ను (ఎముకల కు సంబందించిన ఉచిత ఆరోగ్య శిబిరం) నిర్వహించ బోతున్నామని తెలియచేశారు. మార్చి 1వ తేదీ ఆదివారం స్థానిక హోటల్ తాటిపల్లి రెసిడెన్సి, కొత్తగూడెం లో మెగా హెల్త్ క్యాంపును జరుగుతున్నామని ఆయన వివరించారు. ఉచితంగానే .. ఆర్థోపెడిక్ డాక్టర్ కన్సల్టేషన్, బీపీ ని పరిశీలించుట, షుగర్ పరీక్ష ల తో పాటు.. సుమారు రూ .3000 విలువగల బోన్ మినరల్ డెన్సిటీ(బీఎండీ )పరీక్షల ను అందిస్తున్నామని తెలిపారు. అలాగే డాక్టర్ సూచన మేరకు ఉచితంగా ఎక్సరే కూడా తీయబడునని వివరించారు. అలానే స్టాక్ ఉన్నంతవరకు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయనున్నామని తెలిపారు. కాగా అవసరం ఉన్న ప్రతీ ఒక్కరూ...వైద్య పరంగా...ఉచితంగా అందిస్తున్న ఈ చక్కటి అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా శంకర్ బాబు కోరారు. అయితే 9866113630, 9000992998 తెలిపినటువంటి నెంబర్ లకి ఫోన్ చేసి తమ, తమ పేరు లను నమోదు చేసుకోవాలని ఆయన వివరించారు. మార్చి 1వ తేదీ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు పైన తెలిపిన ఉచిత వైద్య శిబిరం నిర్వహించ బడునని వివరించారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )– శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్,రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్కు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ చెవుగాని పాపారావు, పెండ్లి రామిరెడ్డి , భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

–పెద్దమ్మతల్లిని దర్శించుకున్న శ్రీలంక సుప్రీం కోర్టు జడ్జి

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)నకు శుక్రవారం ఉదయం శ్రీలంక సుప్రీం కోర్టు జడ్జి ఎస్.సురాజ్ రాజాజీ దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవస్థాన సాంప్రదాయం ప్రకారం వేదపండితులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వీరికి పూజల అనంతరం వేదపండితులు మరియు అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదంను అందించారు

# గిరిజన బంజారాల అభ్యున్నతికి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి అమోఘం

**–ఎమ్మెల్యే రాందాస్ నాయక్**
**– ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు**



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)– మండలంలోని పడమట నరసాపురం గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకల్లో వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొన్నారు. ఆలయంలో బంజారాల మత పెద్దల ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి ఎమ్మెల్యే ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు మండల వివిధ శాఖల అధికారులు, బంజారా మత పెద్దలు, ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. గిరిజన బంజారా సాంప్రదాయ నృత్యాలతో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రాందాస్ నాయక్ మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజన బంజారా ప్రజల అభ్యున్నతికి చేసిన కృషి అమోఘమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు తహశీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీఓ అజయ్, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, స్థానిక సర్పంచ్ సంగం లక్ష్మీ కుమారి, పలు గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని తిలకించిన ఐఎన్టియుసి నేత "రజాక్"



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి బుగ్గలు ప్రాంతంగా విరాజిల్లుతున్న కార్మిక వాడల్లో నెలకొని ఉన్న వెంకటేశ్వర ఖని గుట్టపై శుక్రవారం ఘనంగా వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి కొత్తగూడెం ఏరియాఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ హాజరై కళ్యాణని తిలకించడం జరిగినది. అదేవిదంగా రజాక్ తో పాటు ఏరియా లోని అన్ని మైన్ ల నుండి పెద్ద సంఖ్యలో ఐ ఎన్ టీ యు సి నాయకులు వెంకటేశ్వర స్వామి కళ్యాణని వీక్షించారు.కొత్తగూడెం లోని అన్ని ఏరియా ల నుండి ప్రజలు భక్తులు పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు" బి" కేటగిరి వేతనాలను చెల్లించాలి



**– ఏఐటీయూసీ నేత ఎర్రగాని డిమాండ్**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– నగరపాలక సంస్థల పరిధిలో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు బి కేటగిరి వేతనాలను చెల్లించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని బిల్డింగ్ ఆఫీస్ తో పాటు వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న కంటార్డ్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మున్సిపాలిటీలను అప్గ్రేడ్ చేస్తూ కార్పొరేషన్లుగా మార్పు చేసిన నేపథ్యంలో కార్పొరేషన్ పరిధిలో నివసిస్తున్న ప్రజల అవసరాల నేపథ్యంలో పెరిగిన ఖర్చులను దృష్టిలో పెట్టుకొని సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు ప్రస్తుతం చెల్లిస్తున్న సీ కేటగిరి వేతనాలు స్థానంలో బి కేటగిరి వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా విడుదల చేసిన కనీస వేతనాల జీవోలో పేర్కొన్నట్లుగా ఏ బి సి గా విభజించిన కేటగిరీలలో ప్రస్తుతం కార్పొరేషన్ గా కొత్తగూడెం మున్సిపాలిటీ ఏర్పడినందున తక్షణమే" బి" కేటగిరి వేతనాలు చెల్లించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ సమస్య పరిష్కారానికి సింగరేణి యాజమాన్యం సానుకూలంగా ముందుకు రావాలని,లేబర్ అధికారులు దీనిపై చర్యలు తీసుకొని అమలకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కె నరసింహా, వినోద,అనసూర్య, శాంత,లక్ష్మి,సంజీవరావు, రమణ,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ తోనే కార్మిక హక్కులకు రక్షణ



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– ఏఐటీయూసీతోనే కార్మిక వర్గం హక్కులు కాపాడబడతాయని ఏఐటియుసి అనుబంధం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య పేర్కొన్నారు. శుక్రవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ వద్ద ఫిట్ కార్యదర్శి మధు కృష్ణ అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్లో పాల్గొని మాట్లాడారు. అంతేగాక కార్మికుల సంక్షేమం కోసం స్ట్రక్చర్ మీటింగ్ చైర్మన్ స్థాయిలో గుర్తింపు కార్మిక సంఘం గా తమ యూనియన్ చర్చలు జరిపి అనేక హక్కులు సాధించామని తెలిపారు. ట్రేడ్స్మన్, మైనింగ్ స్టాఫ్ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ అన్ఫిట్ అయితే సర్ఫేస్ లో వారిని జనరల్ మజ్దూర్ లు గా మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకించి వారికి ఆర్థిక నష్టం జరగకుండ వారి ఆత్మగౌరవాన్ని కాపాడేమన్నారు. టెక్నీషియన్, మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులకు నేడు సర్ఫేస్ లో కూడా సుటబుల్ జాబ్ ఇప్పించామని తెలిపారు. అందులో భాగంగా అనారోగ్య కారణాల వల్ల వెల్డర్ గా మెడికల్ అన్ఫిట్ అయి జనరల్ మజ్దూర్ గా డిప్రోమోట్ చేయబడి ఏరియా వర్క్ షాప్ లో పని చేస్తున్న జాన్సన్ అనే కార్మికుడి తిరిగి వెల్డర్ గా డెసిగ్నేషన్ ఇప్పించిన ఘనత తమ యూనియన్ కే దక్కుతుందన్నారు.ఈ సందర్భంగా ఆఫీస్ బేరర్ సందేబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారం కొరకు తమ యూనియన్ శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని తెలిపారు. అధికారం ఉన్న లేకపోయినా కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించేది ఏఐటీయూసీ ఎర్రజెండానేనని ఆయన అన్నారు. పిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ వర్క్ షాప్ లోని పలు సమస్యల మీద మాట్లాడుతూ ఏరియా వర్క్ షాప్ లో క్లర్క్ ల ఖాళీలను భర్తీ చేయాలని, ఈ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకుని కార్మికులు వడదెబ్బకు గురి కాకుండా మజ్జిగ ప్యాకెట్ లు ఇవ్వాలని, సెక్షన్ లలో కూలర్ లు ఏర్పాటు చేయాలని, తీవ్ర అనారోగ్య కారణాల వల్ల మెడికల్ బోర్డుకు పెట్టుకునే కార్మికులకు సర్వీస్ తో సంబంధం లేకుండా వారిని మెడికల్ బోర్డు కు అనుమతించి కారుణ్య నియామకాల ద్వారా వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని తదితర సమస్యల మీద వర్క్ షాప్ డి జి ఎం క్రిస్టోఫర్ కు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన డి జి ఎం క్రిస్టోఫర్ పై అధికారులకు మెమొరాండం పంపించి సమస్యల పరిష్కారం చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఆఫీస్ బేరర్ గుమ్మడి వీరయ్య పిట్ కమిటీ సభ్యులు రాజ్ కుమార్,గుమ్మడి మురళి, కరుణాకర్, మెంగనిరోషన్,సత్యనారాయణ, సముద్రాల శ్రీనివాస్, జాన్సన్, జి వి ఎల్, శ్రీనివాస్, హరీష్, కళ్యాణ్, కిరణ్ కుమార్, సలిగంటి శ్రీనివాస్, రాజయ్య,బాలరాజు, కస్తూరి రమేష్,సత్యనారాయణ,మెంఘని అశోక్, బొజ్జ వెంకటస్వామి, నరేందర్, టి ఆర్ ఎస్ రాజు,రమేష్, చంద్రశేఖర్, అత్తార్ పాషా, కిరణ్ కుమార్, ఉమా స్పందన, వాసంతిక, భూపతి రమణ, వెంకటేశ్వర్లు, నరేష్, రామ్ ధని, ప్రవీణ్, పరశురాములు, ముజాహిద్దీన్, చంద్రశేఖర్, అశోక్, అయిమోన్స్, గౌస్,మహేష్, రమేష్, కిషన్, జయరాజు, యేసురత్నం, తుమ్మల శ్రీనివాస్, సందు మహేశ్వర రావు, స్వామి, అంకుష్, సురేష్, ఈశ్వర్ రావు,కిరణ్, అజ్గార్ అలీ, బాబాదిన్, జయరాజు, శామ్యూల్ సుధాకర్, రియాజ్, అల్తాఫ్, శ్రీహరి పరశురాములు, కనకయ్య సంపత్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి





**సర్పంచ్ గుగులోత్ ప్రేమిందర్**

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని హమాలీకాలని గ్రామపంచాయతీ లోని యం పి పి యస్ పాఠశాలను సర్పంచ్ గుగులోత్ ప్రేమిందర్ నాయక్ శుక్రవారం సందర్శించారు. మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థిని, విద్యార్థులతో మాట్లాడి మెను వివరాలను తెలుసుకొని, పిల్లలకు సరైన పౌష్టికాహారం అందించాలని డ్వాక్రా మహిళలకు తెలియజేసారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించటంతో పాటు క్రమశిక్షణతో భవిష్యత్తులో పిల్లలను ఉన్నతమైన చదువులు చదువుకునేలా ఇక్కడ నుండే తయారు చేయాలని పాఠశాల హెడ్మాస్టర్ భద్రమ్మ ని కోరారు. పాఠశాలకు చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని ఇది లేకపోవడం వల్ల పిల్లలకి ఇబ్బంది కలుగుతుందని సర్పంచ్ దృష్టికి పాఠశాల హెడ్మాస్టర్ భద్రమ్మ తెలియజేశారు, త్వరలోనే పాఠశాలకు సంబంధించిన ఈ గోడ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని సర్పంచ్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, హమాలి కాలని పంచాయతీ ఉపసర్పంచ్ తాళ్లపల్లి రాజు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్--2026 ఆవిష్కరణ



లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్--2026ను లక్ష్మీదేవిపల్లిలోని తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ఆపరేషనల్ సర్కిల్ కార్యాలయం వద్ద శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ మరియు సంఘం అసోసియేట్ అధ్యక్షులు గొట్టిముక్కుల మహేందర్ క్యాలెండర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా గొట్టిముక్కుల మహేందర్ మాట్లాడుతూ ఉద్యోగులు సేవాభావంతో విధులు నిర్వర్తిస్తూ సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. పరస్పర సహకారంతో పనిచేసి నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా కృషి చేయాలని సూచించారు. సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలిచే కార్యక్రమాలు చేపట్టి అందరి ప్రశంసలు పొందాలన్నారు. జిల్లా అధ్యక్షులు అనంతుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సంఘం తరఫున తోటి ఉద్యోగులు, పేద విద్యార్థులు, ఆర్థికంగా వెనుకబడిన పద్మశాలి కుటుంబాలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కూడా సంఘం ద్వారా అనేక మంది లబ్ధి పొందుతున్నారని వెల్లడించారు. ప్రతి సంవత్సరం ఉత్తమ విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేయడం, అవార్డులు పొందిన ఉత్తమ ఉద్యోగులను సత్కరించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర కార్యాలయం మరియు అన్ని జిల్లా కార్యాలయాల్లో వివాహ సేవా కేంద్రాలు నిర్వహిస్తున్నామని వివరించారు. సభ్యుల సహకారంతోనే ఈ సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు . హైదరాబాద్లో సంఘానికి స్వంత కార్యాలయ భవనం ఉండి, సేవా కార్యక్రమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నట్రాజ్, ఆర్గనైజేషనల్ కార్యదర్శి పసునూతి వెంకటేశ్వర్లు, కోశాధికారి పుట్ట లింగమూర్తి, ఉపాధ్యక్షులు వేముల మురళి, కొండి పద్మజ, సంయుక్త కార్యదర్శి పోరండ్ల శ్రీనివాసరావు, ఈసీ సభ్యులు దిగిదారి రాము, అంకం సంతోష్ తదితరులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.